శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

"భక్త్యా భగవంతం నారాయణ మర్చయేత్"

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధనీ సభ, తిరుమల వారిచే
ప్రచురింపబడుచున్నది

సంపుటి : 1 నవంబరు 1997 సంచిక - 5

శ్రీ విఖనోమునీంద్రులు

శ్రీ వైఖానస పత్రిక

ఓం నమో నారాయణాయ
ఓం నమో భగవతే వాసుదేవాయ
శ్రీమన్నారాయణ చరణౌ శరణం ప్రపద్యే

ఈ మంత్ర రత్నములను అందఱూ స్మరించుచుండవలయును

వ్యవస్థాపకులు : కీ॥శే॥ **"బాలకళానిధి" దీవి శేషాచార్యులు**

సంపాదకులు :
దీవి విఖనసాచార్యులు

ఉప సంపాదకులు :
వేదాంతం రామకృష్ణమాచార్యులు
అగ్నిహోత్రం రంగాచార్యులు

సంపాదకవర్గ సభ్యులు :
A. శ్రీనివాసాచార్యులు
దీవి వెంకట్రామాచార్యులు
వాదవల్లి జానకి రామానుజాచార్యులు
P. వెంకట రమణాచార్యులు

చందా వివరములు

మహారాజ పోషకులు	రూ.5000/-
రాజపోషకులు	రూ.2500/-
పోషకులు	రూ. 1116/-
సంవత్సర చందా	రూ. 70/-
విడి పత్రిక	రూ. 6/-

ఈ పత్రికలోని రచయితల అభిప్రాయములు వ్యక్తిగతమైనవి. సంపాదకులు గాని, సంపాదవర్గము గాని, శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ వారు గాని వాటికి బాధ్యత వహించజాలరు.

విషయసూచిక

		పేజి
1.	సంపాదకీయం	1
2.	వేదమన్త్రః	3
3.	జ్ఞాన మార్గ స్వరూపం	4
4.	శ్రీ వైఖానస కల్ప సూత్ర అధ్యయనోత్సవము	7
5.	శ్రీ వైఖానస గ్రంథములు	9
6.	దేవాలయములు-నృత్తములు	12
7.	విఖనస తాంబూలములు	14
8.	సుప్రీంకోర్టు తీర్పువల్ల జటిల సమస్యగా మారిన అర్చక సమస్యకు శాశ్వత పరిష్కార మార్గము	15
9.	సమీక్ష	18
10.	Govt. of A.P. Abstract	21
11.	ద్వాత్రింశదపచారములు	25
12.	యువతలో వైఖానసులమను భావన కలుగజేయుట ఎట్లు ?	28
13.	అర్చకుల జీతాలు-ప్రభుత్వ ఉత్తర్వు	31

ఉత్తర, ప్రత్యుత్తరములు, వ్యాసములు, చందాలు, వగైరా పంపవలసిన చిరునామాలు :

శ్రీ వైఖానస పత్రిక
S.V.D.S.V. సభ కార్యాలయం
రింగురోడ్డు - **తిరుమల**
చిత్తూరు జిల్లా - 517 504
ఫోన్ : 77282

శ్రీ వైఖానస పత్రిక
వైద్య సేవాసదన్,
రాజ్ యువరాజ్ ఎదురుగా
గాంధీనగర్, **విజయవాడ** - 520 003
ఫోన్ : 574243

శ్రీ వైఖానస పత్రిక

మాసపత్రిక

"భక్త్యా భగవంతం నారాయణమర్చయేత్"

సంపుటి 1 | నవంబరు '97 | సంచిక 5

సంపాదకీయం

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభయొక్క ఆశయములు ఆ సిద్ధాన్తములను ప్రచారము చేయుటయేగాక శ్రీ వైఖానస శాస్త్రముల ఉనికిని గురించియూ, శ్రీ విఖనసాచార్యులు, వారి శిష్యులైన నల్వురు మహర్షుల గురించియూ, వారి ఉపదేశముల గురించియూ బహుళ ప్రచారము చేయుటయై యున్నవి. అందులో భాగముగా గత కొలది సంవత్సరములుగా ఈ సభ ఈ దిగువ కార్యక్రమములు జరిపినది/జరిపించుచున్నది. వాటిలో ఎక్కువభాగము తిరుమల తిరుపతి దేవస్థాన యాజమాన్యమువారు, ఇతరులు అంగీకరించి ఆచరించుట విశేషము.

1. వైఖానసాగమముపై ఇంగ్లీషులో కల్పతరు రిసర్చి అకాడమీ బెంగుళూరు వారు గ్రంథము ప్రచురించుట. Series No. 16.
2. పై గ్రంథమును తెలుగులో అనువదింపచేసి, T.T.D. వారు ప్రచురించుట. వైఖానసాగమము T.T.D. Series No. 432.
3. తెలుగు, అరవము, కన్నడము, హిందీ భాషలలోని పంచాంగములలో శ్రీ విఖనస జయంతిని శ్రావణ పూర్ణిమనాడు చూపుట. 1998 T.T.D. క్యాలెండర్లలో కూడ వేయబడినది.
4. వైఖానసాగమ గ్రంథముల పునర్ముద్రణ కార్యక్రమము T.T.D. వారు చేపట్టుట. (సుమారు ఆరు లక్షల రూపాయలు). T.T.D. వారి orders dt. 20–9–96; 22–5–97, మరియు 11-8-97.
5. వైఖానసాగమ పాఠశాలలో వైఖానస స్మార్త విషయములను ప్రత్యేకముగా బోధించుటకు ఒక నూతన ఉపాధ్యాయుని ప్రభుత్వము వారు శాంక్షను చేయుట, See G.O. No. 672, dated 7–8–97. (ఆగమ పాఠశాల ప్రిన్సిపాలు శ్రీ శ్రీనివాసాచార్యులుగారి సహాయముతో).
6. ఈశ్వరనామ సంవత్సర బ్రహ్మోత్సవాలలో అన్ని తెలుగు దినపత్రికలవారు ధారావాహికముగా ప్రచురించుచున్న వార్తలలో వైఖానసాగమోక్త విధానముగా ఉత్సవము లెటుల జరిపించబడుచున్నదీ వివరించుట.
7. ఈ సంవత్సరం (1997) బ్రహ్మోత్సవాలను టి.వి. ఛానల్స్ ద్వారా ప్రసారము చేసిన దూరదర్శన్, హైద్రాబాదు, ఈ. టి.వి., జెమినీ టి.వి. వ్యాఖ్యాతలందరూ ప్రతి దినం వైఖానస శాస్త్రోక్త విధానముగా ఈ బ్రహ్మోత్సవములు జరిపినట్లు / జరుగుచున్నట్లు చక్కగా వివరించుట.

8. T.T.D. దేవస్థానంవారు 19-8-97 మరియు 23-9-97 యిచ్చిన వుత్తరువులో శ్రీ విఖనసాచార్య, మరీచి, అత్రి, భృగు, కశ్యప, శ్రీనివాసమఖిల యొక్క తిరునక్షత్రములు ప్రతి సంవత్సరము దేవస్థానం తరపున జరుపుటకు ఆంగీకరించినారు. ఈ సంవత్సరం శ్రీ ఆచార్యులవారి అవతరణోత్సవము ది 18-8-97 న మరియు అత్రి మహర్షి తిరునక్షత్రము 7-11-97 న జరిపినారు. ఆ సందర్భములో వైఖానస పండితులకు సన్మానము జరిపినారు. Orders dated 13-10-97
9. వృద్ధ పండితులకు ఫించను యిచ్చుటకు తిరుమల తిరుపతి దేవస్థానంవారు అంగీకరించి ప్రభుత్వమువారి ఆమోదమునకు పంపుట. దీనికి సంవత్సరమునకు ఆరు లక్షలు వ్యయము కాగలదు. See T.T.D. Board resolution dated 23-6-97.
10. తిరుమల తిరుపతి దేవస్థానంవారి శిల్పకళా శిక్షణ కేంద్రములో వైఖానసాగమములోని శిల్ప విషయములను నేర్పించుటకు వాటిని పాఠ్యగ్రంథముగా సిలబసులో ఆమోదించుట. See Govt. orders dt. 16-10-97.
11. తిరుమలలోని వేద, ఆగమ పాఠశాలలోని దాదాపు 300 మంది విద్యార్థులకు 1997 సం॥ నుంచి ఉచితముగా తిరుమల తిరుపతి దేవస్థానంవారు పాఠ్యగ్రంథములను యిచ్చుటకు ఈ సభవారు కృషి చేసినారు. (ప్రతి సంవత్సరము లక్ష రూపాయలపైగా ఖర్చు కాగలదు). T.T.D. orders dated 6-12-96 మరియు 31-7-97.
12. తిరుమల తిరుపతి దేవస్థానంవారు వేదనాదామృతమను పేరుతో చతుర్వేదములలోని సూక్తములను ఆడియో క్యాసెట్లుగా అందించుచున్నారు. అందులో వాల్యూం 3 గా వైఖానసాగమము ననుసరించి "సర్వదేవతారాధనము"రెండు క్యాసెట్లు శ్రీ మాడంబాకం శ్రీనివాస భట్టాచార్యుల వారిద్వారా చెప్పించి 1997 బ్రహ్మోత్సవములలో విడుదల చేసినారు. వైఖానసాగమ cassettes, T.T.D. వారు తయారుచేయుట. Cassette Nos. S.V.R.P. 1038 మరియు 1039.
13. శ్రీ వైఖానస పత్రిక నిర్వహించుట.
14. తిరుమలలో శ్రీ విఖనసాశ్రమ నిర్మాణము. అందులో శ్రీ ఆచార్యులవారి ప్రతిష్ట.
15. యింకనూ కొన్ని ప్రణాళికలు సంబంధిత ఆఫీసులలో పరిశీలనలో నున్నవి. వాటిని గురించి తర్వాత వివరించబడును.

సభవారు చేయుచున్న ఈ కృషిని గురించి కొందరు వైఖానసులన్న మాటలివి "ఎక్కడ వున్నవాళ్ళు అక్కడ అంతమాత్రం చేయటములో విశేషమేమున్నది". నిజమే. వైఖానసమును గురించి దాని విశిష్ఠతను గురించి ప్రచారము చేయుట అవుసరము. వైఖానస పత్రికయొక్క ముఖ్యోద్దేశమిదియే.

వైఖానస భగవచ్ఛాస్త్ర విషయములను అర్చకులకు, యితర వృత్తులలో నున్న వైఖానసులకు, వైఖానసేతరులకు విశదీకరించుటయే మన కర్తవ్యము. తెలుసుకోవలయుననే ఉత్సాహము యువకులలో, ఉద్యోగములు చేయువారిలో, వైద్య, వ్యాపార వృత్తులలో యున్నవారిలో బాగా కన్పిస్తోంది. అది ఎలా అందివ్వాలి అనే అంశముపై సలహాలు స్వీకరించబడును.

- దీవి విఖనసాచార్యులు

వేదమన్త్రాః

ఆత్రేయ శ్రీనివాసః, రెడ్డిపాలెం (కృష్ణాజిల్లా)

మం॥ త్ర్యంబకం యజామహే సుగన్ధిం పుష్టివర్ధనమ్ ।
ఉర్వారుకమివ బన్ధ నా న్మృత్యోర్ముక్షీయ మా ఽమృతాత్..

భావము : త్రినేత్రధారియైనట్టియు, శరీరమునుండి సుగంధ వాసనలు వెదజల్లునట్టియు, శారీరక, లౌకిక, వైదిక పుష్టి (వేదోక్త కర్మల చేయు సామర్థ్యము) ప్రదాత అయినటువంటి వాడును, పార్వతీ పతియైనట్టి శివుని ధ్యానించుచున్నాను. ఓ పరమేశ్వరా! నీవు మమ్ములను, పండినట్టి దోసకాయను బంధకము (తీగ) నుండి ఎట్లు అనాయాసముగా తొలగించగలమో అట్లే మృత్యు బారినుండి వెంటనే రక్షింపుము. (మృత్యువును మానుండి తొలగించుము.) అమృతప్రాయమైన మోక్షమునుండి మాత్రము తొలగింపకుము.

ఈ మంత్రమునకు "మృత్యుంజయ" మంత్రమని సంజ్ఞ కలదు. మార్కండేయుడు యీ మంత్రమును నిష్ఠతో జపించి పరమశివుని మెప్పించి ప్రత్యక్షముగావించుకుని ఆయన అనుగ్రహముతో మృత్యువును జయించి చిరంజీవి అయినాడు. శ్రీ వికనోమహర్షి యీ మంత్రమును పంచగవ్య ప్రాశనము నుంచి సర్వక్రియల యందును వినియోగపరచినారు. రుద్రునకు ఆహుతి యీయవలసినపుడు యీ మంత్రముతోనే యీయవలసిందిగా విధించినారు.

మృత్యువును జయింపవలసిన అవసరమేమి ? "జాతస్యహిధ్రువో మృత్యుః" అని భగవద్వాక్యమై యుండగా జయించువారెవరు ? ఈ మంత్ర ప్రయోజన ప్రభావము లెంతవరకు? అను సందియములుత్పన్నమైనవి. జీవునకు పాంచ భౌతిక దేహధారణ చేయగనే విధాత కొంత ఆయుర్దాయమును నిర్ణయించును. అది పూర్తికాగానే జీవుడు ఈ స్థూల దేహమును వీడును. ఇది సహజము. కాని (మనుఃస్మ) "అనభ్యాసేన వేదనా మాచారస్యచవర్జనాత్, ఆలస్యాదన్న దోషాచ్చ మృత్యుర్విప్రాన్ జిఘాంసతి". వేదముల నభ్యసింపకపోవుటవలన, ఆచారములు విడుచుట వలన, అలసత వలన, తినునట్టి ద్రవ్యములందలి (అన్నములు) దోషముల వలన మృత్యువు జనులను చంపదలచుచున్నది. ఇదిగాక (శ్రు) "మృత్యుర్ధావతి పంచమ ఇతి" అను శ్రుతి వాక్య ప్రకారము ఎల్లపుడు మృత్యువు విరాట్పురుషుని ఆజ్ఞ, భయముల వలన నడచుచున్నది. అందువలన అనాచారపరులను మృత్యువు వెన్నాడుచుండును. అదిగాక 60 సంవత్సరములకు "ఉగ్రరథము", 70 సంవత్సరములకు "భీమరథము", 78 సంవత్సరములకు "విజయరథము" అను పేర్లు గల మృత్యుదేవత చంపజూచును. నవగ్రహముల గోచారము వలన అనేకమార్లు జీవితములో మృత్యు గండములు ఆసన్నమగును. ఇవి యన్నియు ఆయుర్దాయము వున్నప్పటికి మృత్యువు దగ్గరకు మనలను తీసుకొనిపోవు సమయములు. ఇట్టి సమయములందు పై చెప్పబడిన మృత్యుంజయ మంత్రము దోషానుగుణ్యముగా సహస్ర సంఖ్యాకములుగా జపించి మృత్యువుచే అనుగ్రహింపబడి మృత్యువాతనుండి తప్పుకొనుచున్నాము.

ఇది లోక విదితమైన విషయమే. అట్టి అప మృత్యువు భయమునుంచి సులభముగా విడివడగల మంత్రమునకు అపమృత్యుమంత్రమని కూడ కొందరు చెప్పుచున్నారు. కార్తీక మాసమంతయు స్కాందపురాణ వాక్యముల ననుసరించి నక్షత్రవ్రతముల నాచరించి సంధ్యాసమయమున శైవులు కూడ యీ మంత్రమునే జపింతురు.

"ఇతి శమ్"

జ్ఞానమార్గ స్వరూపం

డా॥ వేదాంతం శ్రీ విష్ణుభట్టాచార్య, M.A., Ph.D.,
తిరుపతి.

భగవంతునికి జరుపు పూజా మార్గాలు చరిత క్రియ జ్ఞాన యోగాలుగా వైఖానసాగమం నిర్దేశిస్తుంది. చరితమంటే విఖనస కల్పసూత్రం. అందు నిషేకము మొదలు పదునెనిమిది సంస్కారాలు, పాక, హవిః, సోమ అనెడి ఇరువది ఒక్క యాగములు, బ్రహ్మ-దేవ-పితృ-భూత, మనుష్య అనెడి పంచ మహాయజ్ఞములు, ఇవి అన్నియు మానవుడు సంస్కారవంతుడు ఎట్లు అగునో ఆ విధముగా నిర్ణయింపబడినవి. ఇది చరితమార్గమని "చరితం భగవతా విఖనసా సూత్రే విస్తరేణ ప్రణీతం" అను ప్రమాణముతో తెలియచేయబడినది. నిషేకాది సంస్కారములతో సంస్కృతుడైన పరంపరాయుక్త మానవుడే 'ఆచార్యుడు' అని మనువు తన ధర్మశాస్త్ర గ్రంథంలో పేర్కొనటం ఒక ప్రత్యేకత.

క్రియామార్గమంటే ఆలయ నిర్మాణ, బింబకల్పన, బింబ ప్రతిష్ఠ, అర్చన, స్నపన, ఉత్సవ, విశేషపూజ, ప్రాయశ్చిత్తాది క్రియలు. ఇవే ఆగమశాస్త్రం నిర్దేశించే విధులు. ఈ క్రియాచరణ ఫలప్రాప్తి ద్వారానే పరమాత్ముడైన పరబ్రహ్మ వద్దకు దగ్గరగా వెళ్లగలం భగవంతునికి కర చరణాది అవయవములు ఏర్పాటు చేసి ఆసనస్వాగతాది ఉపచారములు జరిపి ప్రకృతి ప్రసాదితములైనవాటితో అర్చన చేసి లోకజనహితాన్ని కాంక్షించటం క్రియాభాగ కర్మానుష్ఠాన లక్ష్యం. క్రియాకర్మల అనుష్ఠాన ఫలితం యజ్ఞకృత ఫలితంతో సమానమని గ్రంథాలలో అంతటా చెప్పబడి ఉంది.

ఆచార్య - అర్చక - పాచక - పరిచారక - భక్త - యజమానులందరూ వారి శరీర శుద్ధికి గాను ఆగమగ్రంథాలలో యోగభాగం అనెడి ఒక విశిష్ట అంశములతో కూడిన మార్గం చెప్పబడింది. జీవాత్మా పరమాత్మల సంయోగమే యోగము. యమ నియమాది యోగాంగాలతో శరీరశుద్ధి జరుపుకొని మనో నిర్మలతను సాధించుకొని ఆచార్యార్చకులు అర్చన - ధ్యానాదులు జరుపుటకు సిద్ధం కావలె. ఇదే యోగ భాగ లక్ష్యం.

అర్చనాంగ క్రియలన్నీ బ్రహ్మజ్ఞాన సాపేక్షాలుగా ఉంటాయి. పరమాత్మ స్వరూపం, శ్రీస్వరూపం, ప్రకృతి, వైకుంఠవర్ణన, సృష్టి, శరీరం, పుణ్యపాపములు, సమారాధనభేదములు అనెడి ప్రధానాంశాల వివరణయే జ్ఞానమార్గ స్వరూపం. ఇందు వేదాంత విషయములు అధికం. ఆగమశాస్త్రాంతర్గత జ్ఞాన భాగ విషయములను అధ్యయనం చేసిన పిమ్మటే అర్చనాదులకు ఉపక్రమించటం శాస్త్ర సమ్మతం. తద్వారానే క్రియాఫలితం సాధ్యం. జ్ఞాన మార్గాంతర్గత విషయములను యథాశక్తి వివరించటమే ఈ వ్యాస ముఖ్యోద్దేశ్యం.

పరమాత్మ స్వరూపం :

పరమాత్మునియొక్క భావము "తత్త్వం" "తస్యభావః తత్త్వం" అది తెలుసుకొనుటకు జ్ఞానం, ఈ జ్ఞానాన్ని తెలుసుకొన్నవారు బ్రహ్మవేత్తలు.

"క్షీరేసర్పిః తిలేతైలం పుష్పేగంధః
ఫలేరసః కాష్ఠే అగ్నిరివ అన్తర్బహిశ్చ తాత్సర్వం"

పాలయందు నెయ్యి, తిలలందు తైలము, పుష్పమునందు గంధము, ఫలమునందు రసము, కాష్ఠము నందు అగ్ని ఉన్నట్లు పరంధాముడు పరంజ్యోతి సర్వజ్ఞుడు సర్వశక్తిమయుడు సర్వాధారుడు సనాతనుడు నిశ్చలుడు నిత్యుడు అచింత్యుడు అప్రమేయుడు నిరవయవుడు నిరాద్యంతుడు నిర్వికల్పుడు నిర్వ్యందుడు నిర్వచనుడు అతీంద్రియుడు సర్వవ్యాపి స్రష్టా పాతా హర్తా అని పరమాత్ముని యొక్క స్వరూపం తెలుపబడింది.

శ్రీ స్వరూపం :

పరమాత్మునియొక్క విభూతి లక్ష్మి, ఈ లక్ష్మి ఆద్యంతరహిత, అవ్యక్త రూపిణి, అప్రమాణ, విష్ణువుయొక్క సంకల్పానురూపిణి, నిత్యానందమయి, మూలప్రకృతిరూప, శక్తి, ప్రకృతి, మాయ కూడా.

ప్రకృతి :

మాయ ప్రకృతి, మాయి విష్ణువు అని చెప్పబడింది. ప్రకృతి పురుషులు అనాదులు, ఈ ప్రకృతి నుండియే సృష్టి ఆవిర్భవించింది. ఇది చేతనమని అచేతనమని రెండు విధాలు, అచేతనము పంచభూతములతోనూ మనస్సు బుద్ధి అహంకార రూపములతోనూ ఎనిమిది విధములు. జీవులన్నీ చేతనములు.

వైకుంఠ వర్ణనం :

వైకుంఠం నాలుగు విధాలుగా చెప్పబడింది. ఆమోద, ప్రమోద, సమ్మోద, వైకుంఠములని. ఇది బంగారుమయములైన ద్వారగోపుర తోరణ పుష్ప సహస్రములతో ద్వాదశతలములతో దేవీ భూషణ ఆయుధములతో బ్రహ్మదేవ గంధర్వ దివ్య పరిజనులతో కూడి ఉంటుంది. ఇందు ఆమోదలోకంలో విష్ణువు, ప్రమోదలోకంలో మహావిష్ణువు, సమ్మోదలోకంలో సదావిష్ణువు, వైకంఠంలో సర్వవ్యాపి నారాయణుడు ఆసీనులై ఉంటారు.

సృష్టి :

"ఆత్మన ఆకాశస్సంభూతః" ఇత్యాది శ్రుతి రీత్యా పరమాత్ముని యొక్క ఆత్మనుండి ఆకాశము ఉద్భవించింది. ఆ ఆకాశమునుండి వాయువు, వాయువునుండి అగ్ని, అగ్నినుండి నీరు, నీటినుండి భూమి, భూమినుండి ఓషధులు, ఓషధుల నుండి అన్నం, ఆ అన్నంద్వారా ప్రాణికోటి పుట్టుచున్నవని తెలియుచున్నది. పరమాత్మునియొక్క నాభిపద్మం నుండి బ్రహ్మ ఆవిర్భవించి ఈ ప్రపంచము నంతటిని సృష్టించుచున్నాడని జ్ఞానభాగ సారం.

శరీరం :

అన్నము మూత్ర - పురీష - శుక్ల (శోణితము) అని మూడురకములు. శుక్ల శోణితముల సంయోగమే శిశు ఆవిర్భావం. శరీరంలో వాక్ - పాణి - పాద- పాయు - ఉపస్థ అనెడి పంచ కర్మేంద్రియాలు, శ్రోత్ర - త్వక్ - చక్షుః - జిహ్వా - ఘ్రాణం అనెడి పంచ జ్ఞానేంద్రియములు, మనస్సు-బుద్ధి-అహంకారం-ప్రాణం అనెడి అంతఃకరణ చతుష్టయం, ఆత్మ, పంచతన్మాత్రలు, పంచమహాభూతములు ఈ ఇరువది ఐదు లక్షణములు ఉండునని "పంచవింశాత్మకః పురుషః" అనెడి జ్ఞాన భాగ ప్రమాణమును బట్టి తెలియుచున్నది.

పుణ్యపాపములు :

శరీరాన్ని సుకృతం దుష్కృతం అనెడి రెండు మార్గాలలో నడిపించవచ్చు. అధర్మ మార్గం దుష్కృతం, ఇది రౌరవాది ఏకవింశతి నరకములు అనుభవించి శస్త్ర అగ్ని యంత్రాదులచే పీడింపబడి మాటిమాటికి అనేక జన్మలు ఎత్తవలసి ఉండును.

ధర్మమార్గం సుకృతం, యజ్ఞదానాది కర్మలు చేసి పుణ్యం సంపాదిస్తే పుణ్యలోకంలో భోగాలు అనుభవించి ఉత్తమ జన్మలు అనుభవించవలసి ఉండును.

సమారాధన భేదములు :

మోక్షప్రాప్తికి జ్ఞానభాగంలో జప - హోమ - అర్చన - ధ్యానములనెడి నాలుగు విధానములను మహర్షులు నిర్ణయించిరి. అందు అష్టాక్షర ద్వాదశాక్షర మంత్రములతో ధ్యానము చేయుట జపము, "అగ్నిముఖావై దేవాః" అనెడి ప్రమాణమును అనుసరించి వైదికమంత్రములతో హోమము చేయుట హోమము అనబడును. గృహమందు గానీ దేవాలయమందుగానీ వైదికమార్గముతో ఉపచారములతో ప్రతిమారాధన అర్చన అనబడును. ఇందు గృహార్చన స్వార్థయజనమని, ఆలయార్చన పరార్థయజనమని అనబడును. అష్టాంగ యోగమార్గంతో పరమాత్ముని గూర్చి జీవాత్మ చింతించటం ధ్యానమనబడును. ఇందలి అర్చన చాలా గొప్పదని "తేష్వర్చనం సర్వార్థ సాధనం స్యాత్" అనెడి ప్రమాణరీత్యా తెలియబడుచున్నది.

నిర్వికార, నిరంజన, నిర్గుణ, నిశ్చల, అమల, స్వచ్ఛ, సర్వజ్ఞ, సర్వశక్తిమయములైన శక్తి సంపదలతో నిండిన మహనీయునియొక్క రూప విశేషములు, కర్మ విశేషములు అవగతం చేసుకొని చక్కని వైదిక మార్గ వాతావరణమును శరీరమునకు అలవరుచుకొనుటకు ఉపయోగపడు ప్రధాన సాధనమే జ్ఞానమార్గము. ఇదే జ్ఞానమార్గ స్వరూపం.

"జ్ఞానం సమ్యగవేక్షణం"

సూక్తులు - సుభాషితాలు

ఓం సహనావవతు । సహనౌ భునక్తు
సహ వీర్యంకర వావహై । తేజస్వినావధీత మస్తు
మా విద్విషావహై । ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః ॥

కలసిమెలసి తిరుగుదాం - కలసి మెలసి పెరుగుదాం
కలసిమెలసి కలిమి బలిమి గుణము పెంచుదాం.
కలసి మెలసి తెలుసుకొన్న తెలివిని వెలిగించుదాం.
శాంతి, శాంతి శాంతి యనుచు శాంతి పూజ చేయుదాం
ఓం, ఓం అనుచు - ఓంకారము పాడుదాం.

(ఆధారం, శ్రీ సత్యసాయి దివ్యలీలామృతం పేజి 18)

సేకరణ : **ఖండవిల్లి వెంకటాచార్యులు**

శ్రీ వైఖానస కల్పసూత్ర అధ్యయనోత్సవము

కార్యదర్శి శ్రీ వైఖానస దివ్యసిద్ధాంత వివర్ధినీ సభ

వేదములు అధ్యయనము ద్వారా ఇన్నివేల సంవత్సరములుగా పోషించబడుచున్నవి. వేద పారాయణములోని విశిష్టత అందరికీ విదితమే.

నాలాయిర దివ్య ప్రబంధము మరుగున పడకుండా కాపాడుటకు కొన్ని పద్ధతులు ఆచరణలో కలవు. అవి ఏమనగా

1) ప్రతి దినము పూజాకాలములో పఠించుట.
2) ఆళ్వారాదుల జనన నక్షత్రమునాడు శాత్తుమొరగా నిర్ణయించి అంతకు పూర్వము పది రోజులు వారు రచించిన పాశురములను అనుసంధానము చేయుట.
3) అధ్యయనోత్సవము : వైకుంఠ ఏకాదశికి ముందుగా 11 రోజులు ఆ తర్వాత 11 రోజులు శ్రీ స్వామివారు, శ్రీ భాష్య కారుల ఎదుట మొత్తము దివ్య ప్రబంధంలోని నాలుగువేల పాశురములు సంపూర్ణముగా ప్రతి సంవత్సరము పఠించుట.

ఈ పద్ధతి వల్ల వేదములు, దివ్య ప్రబంధము చక్కగా రక్షింపబడి పోషించబడుచున్నవి.

అదే విధముగా భగవాన్ శ్రీ విఖనోమునియొక్క సందేశమును ప్రచారము చేయుటకు ఈ ప్రణాళిక చేబట్టబడుచున్నది. అర్చనా విధానమునకు సంబంధించిన శాస్త్రము ఆలయములలో క్రియా రూపముగా ఆచరించబడుచున్నది. శ్రీ విఖనస మహర్షి చెప్పిన కల్ప సూత్రములో స్మార్తము, ధర్మము, ప్రవర, శ్రౌతము అను భాగములు కలవు. యివన్నియు కలిసి 11 ప్రశ్నలు. యిందులో ఎన్నియో విలువ గల రత్నములు గలవు. వాటిని భావితరములవారికి తెలుపుట అత్యంతావశ్యకము.

అందుచే ఈ ప్రశ్నలు ప్రతి సంవత్సరము అధ్యయనోత్సవము పేరిట పఠించబడును. అవకాశమున్నచో 32 ప్రశ్నలు చదువవలెను.

1. శ్రావణ పౌర్ణమినాడు శ్రీ విఖనసాచార్యులవారి అవతరణోత్సవము జరుపబడును.

2. ఆ రోజుతో కలసి పది రోజులు అగునట్లుగా ముందు తొమ్మిది రోజులు ప్రతి దినము ఈ దిగువ పద్ధతిలో శ్రీ వైఖానస కల్ప సూత్ర అధ్యయనోత్సవములు. అనగా ప్రతి దినము రెండు లేక మూడు గంటల కాలము సూత్ర పఠనము చేయుట.

మొదటిరోజు	ప్రథమ ప్రశ్న	21 ఖండలు	180 సూత్రములు	19 పేజీలు
రెండవ రోజు	ద్వితీయ ప్రశ్న	18	149	16
మూడవ రోజు	తృతీయ ప్రశ్న	23	230	19
నాలుగవ రోజు	చతుర్థ ప్రశ్న	14	139	14
అయిదవ రోజు	పంచమ ప్రశ్న	15	245	19
ఆరవ రోజు	షష్ఠ ప్రశ్న	20	168	16
ఏడవ రోజు	సప్తమ ప్రశ్న అష్టమ ప్రశ్నలు	20	188	19

ఎనిమిదవ రోజు	నవమ ప్రశ్న దశమ ప్రశ్నలో 8ఖండలు	23	224	20
తొమ్మిదవ రోజు	దశమప్రశ్న 9 ఖండ నుండి 15 ఖండాలు ఏకాదశ ప్రశ్న	15	183	14
పదవ రోజు	అవతరణోత్సవము వికనస స్తోత్రములు వగైరా కార్యక్రమములు			

3. అవకాశము గల చోట్ల ఉదయము సూత్ర పఠనము, సాయంత్రం ఒక గంటసేపు వాటిలోని విషయములు విశదీకరించుట చేయవలయును.

4. రాబోవు సంవత్సరము నుండి ఈ అధ్యయనోత్సవము తిరుమలలో గల శ్రీ వికనసాశ్రమములో జరుపబడును.

5. శ్రీ వికనస జయంతి జరుపుచున్న ఆలయములలో కూడ ఈ అధ్యయనోత్సవము జరుపవలసినదిగా ప్రార్థించుచున్నాము.

6. అట్లు జరిపిన అర్చన సంఘాల వారికి ఖర్చుల క్రింద పారితోషికముగా Rs. 558/- (అర్థ వెయ్యి నూట పదహార్లు) తగ్గకుండా పంపుటకు ఆయా జిల్లాలలో గల ధనికులు సహాయము చేయవలెను. అట్టి సౌకర్యము లేని చోట్లకు ఈ వారు పై మొత్తమును పంపి ప్రోత్సాహించగలరు.

7. శ్రీ వికనసాచార్యుల వారి సూత్రమును వ్యాప్తి చేయుటయే ఈ ప్రణాళిక యొక్క ముఖ్యోద్దేశ్యము.

8.ఇంకనూ వ్యవధి యున్నందున ఈ ప్రణాళికపై నలహాలు పంపినచో పరిశీలించబడును.

సన్మానము

ది. 26-10-97 ఆదివారం, మధ్యాహ్నం, కాకినాడ - శ్రీ శీతారామస్వామి ఆలయంలో స్థానిక వైఖానస మండలి ఆధ్వర్యంలో జరిగిన సభకు శ్రీమాన్ వేదాంతం నరసింహాచార్యులు గారు అధ్యక్షత వహించిరి. వైఖానస ఆగమ ప్రచారానికి, ఎనలేని సేవలు చేసిన T.T.D. ఆగమ పండితులు శ్రీమాన్ మాడంబాకం కృష్ణస్వామి శ్రీనివాసా భట్టాచార్యులు వారికి, శ్రీవైఖానస పత్రికా సంపాదకులు శ్రీమాన్ దీవి వికనసాచార్యుల వారికి సన్మానములు చేసిరి. తదుపరి సన్మానితులు తమకు జరిపిన సత్కారమునకు తగు రీతిలో సమాధానములు చెప్పిరి.

శ్రీ వైఖానస గ్రంథములు

(గతసంచిక తరువాయి)

- అత్తిలి గోపాలకృష్ణమాచార్యులు
నరసాపురం.

భృగుముని రచితములయి 'అధికార' సంజ్ఞికములైన సంహితలలో నేటికి మిగిలినవి 1) క్రియాధికారము, 2) యజ్ఞాధికారము, 3) ఖిలాధికారము, 4)ప్రకీర్ణాధికారము, 5) వాసాధికారము అనునవి అయిదుమాత్రమే యని యిదివరకు తెలిపియున్నాము. వీనిలో చివరిది (అయిదవది) యగు "వాసాధికారము" ఇంకనూ వ్రాత ప్రతిగానే యుండిపోయినట్లు కూడా వ్రాయసియున్నాను. తక్కినవి నామమాత్రావశిష్టములే. అక్కడక్కడ వ్యాఖ్యానాదులలోను, ఇతరుల రచనలలోను, "ఇతి నిరుక్తాధికారే" "ఇతి వర్ణాధికారే" అనుచు కొన్ని శ్లోకపంక్తులుదహరింపబడుట కనుపించుచుండును. ఇందులకు ప్రోద్బలకముగా, కొంత పరస్పర విరుద్ధముగా కొన్ని గ్రంథములు భృగు ముని రచనలు 11 అనీ, కొన్నింటిలో 13 అనీ, కొన్నిచోట్ల 14 అనీ పేర్కొనుచున్నవి. భృగువు తన రచనలు 11 అని యజ్ఞాధికారములో భార్గవం యన్మయాకృతం తదేకాదశధామతమ్ అని స్పష్టీకరించెను. అవి ఖిలము (ఖిలతంత్రము), పురాధికారము (పురాతంత్రము), మానాధికారము, అర్చనాధికారము, వర్ణాధికారము, నిరుక్తాధికారము, ప్రకీర్ణాధికారము, యజ్ఞాధికారము, వాసాధికారము, క్రియాధికారము, ఉత్తరతంత్రము అని భృగుమునియే స్వయముగా పేర్కొనెను. "మరీచి - విమానార్చనకల్పము" అను తన గ్రంథములో గ్రంథ పరిగణనము చేయుచూ పై 11 గాక ఇంకొక రెండు గ్రంథములను, చిత్రాధికారము, ప్రతి గృహ్యాధికారము అనువాటిని చేర్చి 13 గా చెప్పెను. భృగువు తన వాసాధికారములో ఇంకను వేరొకదానిని "ఖిలాధికారము"ను చేర్చెను. ఇప్పటికి భృగు రచనలు 14 అని తేలినట్లు చెప్పటయే పండితార్థము. "అసలువాడు పాడెగేదె అంటే పారుగువాడు గొడ్డు గేదె" అన్నట్లు ఈ సంఖ్యా నిర్ణయమును గాలికి వదలివేయవలసినదేనా ? దీనికేదైనను పరిష్కారమున్నదా ? అని ఆలోచించినచో అట్టిది లేకపోలేదు. వీరందరూ వేరు వేరు చోట్లనుండి రచనలు సాగించినట్లు లోగడ చెప్పబడినది కదా ! మరీచి విమానార్చన కల్పము రచించుటకు ముందు భృగువు 11 గ్రంథములే రచించియుండవచ్చును. పిదప మఱియు సాగింపగా, మరీచి తన రచన ముగించునప్పటికి భృగువు మరియు రెండు గ్రంథములను రచించియుండును. అప్పుడు 13 అగును కదా ! ఇట్లే భృగువు తన రచనా వ్యాసంగము సాగింపగా, వాసాధికారములో - వేఱొకటియు చేరి 14 గ్రంథములు భృగు ప్రణీతములుగా స్థిరీకరింపబడుటలో విప్రతిపత్తి లేదు. "ఆనంద సంహిత" లో మరీచి - తాను లక్షగ్రంథము సమ్మతముగాను, అందర్థభాగము (50 వేలు) భృగువు వైఖానస శాస్త్రగ్రంథములను రచించినట్లు పేర్కొనెను. ("లక్ష గ్రంథేన మారీచం,

తదర్ధం భృగుణోదితమ్) ఈ సంఖ్య (50 వేలు భృగు రచనలు) మరీచి (ఆం. సం.లో) చెప్పినట్లే భృగువు (యజ్ఞాధికారములో) చెప్పెను. భృగు రచనలు 11 అయినను, 13 అయినను, 14 అయినను గ్రంథ సంఖ్య 64 వేలు కాక తప్పదు. పై 50 వేలు అప్పటికైన గ్రంథ సంఖ్య యనియే గ్రహింపదగును. అట్లు కానిచో వైఖానస శాస్త్రము మొత్తము నాల్గు లక్షలు అనుట కుదరదు.

ప్రస్తుతము నిల్చియున్న భృగుముని రచనలు 4 (లేక 5) సమగ్రములుగానే కానవచ్చుచున్నవి. ఎట్లనగా 1) క్రియాధికారము 39 అధ్యాయాలు, 2) ప్రకీర్ణాధికారము 37 అధ్యాయములు, 3) యజ్ఞాధికారము 5 అధ్యాయములు, 4) ఖిలాధికారము 43 అధ్యాయాలు (వీనిలో అచ్చటచ్చట గ్రంథపాతములు) (Lancunae) ఉన్నవి. ఈ నాలుగును ముఖ్యతమమైనవి. వాసాధికారము 51 అధ్యాయముల వ్రాతప్రతిగానే వుండిపోయినది. ఇట్లే అర్చాధికారము 38 అధ్యాయములు; నిరుక్తాధికారము 36 అధ్యాయాలు ఈ మూడు తిరుమల - తిరుపతిలో ఉన్నట్లు చెప్పుకొందురు. వాసాధికారము పశ్చిమ గోదావరి జిల్లా **తేతలి** గ్రామములో కూడా వ్రాత ప్రతి యున్నదంటారు. కొన్ని భాగాలు - వాస, మాన, చిత్రాధికారాలనుండి గ్రహించి ప్రతిష్ఠానుక్రమణిక అనుగ్రంథముగా 1979 లో నల్లూరు శ్రీ వైఖానస భగవచ్ఛాస్త్రగ్రంథమాల వారిచే ప్రకటింపబడినది.

1. క్రియాధికారము : ఉపోద్ఘాతములోని 18 వ పుటయందును, మూలములోని 65 వ పుటలోను - బ్రహ్మయజ్ఞమును గూర్చి చెప్పుచు అందు "ద్వాదశసూక్త పఠనము" ఆవశ్యకమని వక్కాణింపబడినది. ద్వాదశ సూక్తములు, తత్తత్సూక్త ప్రతీకములు (ఆరంభములు) ఇట్లు వివరింపబడినవి. "బ్రహ్మ యజ్ఞంచకుర్వం తన్నాక్షై ద్వాదశభిస్తథా । జపే । ధృతంచ సత్యంచ, తథా 2 దేవకృతస్యచ । 3 యన్మేగర్భాది సూక్తంచ తర 4 త్సమమతః పరం । 5 వసోపవిత్రమిత్యాది 6 జాతవేదసఇత్యః 7 విష్ణోర్నుకాది సూక్తంచ 8 క్పారుషం సూక్తమేవచ। 9 ఏకాక్షరాది సూక్తంచ 10 ధ్రువసూక్తమతఃపరం 11 "త్వమగ్నేరుద్ర ఇత్యాది సూక్తం చైవమతఃపరం। 12. పవస్యాది తథాసూక్తమేతద్ద్వాదశ సూక్తకమ్" అను కారికల ప్రకారము ద్వాదశ సూక్తములను పఠింపదగును (ఈ 12 సూక్తములు "వైఖానస మంత్ర ప్రశ్నలలో"ని ప్రథమ ప్రశ్నయందున్నవి) క్రియాధికారములో బ్రహ్మయజ్ఞ పఠనీయములై పూర్వోక్తములై ద్వాదశ సూక్తములు మాత్రమేగాక, తత్తత్సందర్భములలో ఇంకను కొన్ని ముఖ్య సూక్తములు సప్రతీకములుగా పేర్కొనబడినవి. ఎట్లనగా - 1 "జాతవేధసే" ఇత్యాదిగా "దుర్గాసూక్తము, 2 "పరిణోరుద్ర" స్తుప్రీతం, "ఆవోరాజన్", "మీధుష్టమశివతనుం" "అర్ఘన్ భిభర్షి' (త్వమగ్నెరుద్ర:"ఇదియొకటియే ఇంతకుముందు చెప్పబడుచున్నది) ఇత్యాది రుద్రసూక్తములు, 3 ఉపశ్వాసాయ పృథివీం" ఇత్యాది (భేరీ) దుందుభి సూక్తము, 4 "గావోహినామ" మున్నగు గోసూక్తము 5 "ఆగోదానా త్పలేదిదమ్" మున్నుగా గోదాన సూక్తము, ఇత్యాది వరుసగా ప్రథితములును, పరిచితములును అగు, పురుష, నారాయణ, శ్రీ, భూ, నీళా, విశ్వజిదాత్మ, ఖననౌషధీ, స్వస్తి, శుకున, నాపో, హిరణ్య, పవమాన, సూక్తములును ఉట్టంకింపబడినవి. మరియు క్రియాధికారములో పంచగవ్య లక్షణము, కైశికగాన లక్షణము (ఇది రాయల "ఆముక్తమాల్యద"లోని

మాలదాసరికథలో పేర్కొన్న మంగళ కైశికీగానము) షడ్విధశాంతులు. (అవి 1. అతిశాంతి, 2. అద్భుత శాంతి, 3. సామాన్యా, 4. త్వాత, 5. లఘు, 6. మహాశాంతులు) వాని ప్రయోజనము, ఆచరణ సందర్భములు వివరింపబడినవి. విష్ణు పంచకదినములు (అమావాస్య, పూర్ణిమ, ఉభయద్వాదశులు, శ్రవణమును) అనునది విశేషములుగా చెప్పబడినవి. శ్రవణనక్షత్రము, ద్వాదశి కూడిన రోజు అతి ప్రశస్తమని పేర్కొనబడినది. ఇందలి 39 వ అధ్యాయములోను బహు విశేషములు విశదీకరింపబడినది. ఇందే పూజాత్రైవిధ్యము చెప్పబడినది. దీని ప్రకారము 1) మానసిక పూజ, 2) హోమపూజ, 3) బేరపూజ అను మూడింటిలో ఏదైననూ ఆచరణీయమే అని సూచించబడినవి. ఈ గ్రంథరాజములో విఖనసోత్పత్తికి సంబంధించిన పౌరాణిక గాథ వివరముగా ప్రస్తావింపబడినది. వైఖానస సూత్ర వ్యాఖ్యాతయైన "నృసింహ వాజపేయాజి" ఈ గ్రంథమును మిక్కిలి ప్రమాణముగా స్వీకరించెను. క్రియాకలాపములోని ఆశయాన్ని "నారాయణః స్వయం గర్భే ముద్రాంధారయతేనిజాం" ఇత్యాదిగా (28-36-43-44 అధ్యాయాలలో) భృగువు వివరించినాడు. సారాంశమేమనగా వైఖానసులకు తప్తముద్రాంకన సంస్కారము లేదని, వారికి విష్ణువే స్వయముగా వైష్ణవత్వమును సిద్ధింపజేసి, వారు గర్భ వైష్ణవులు, సజ్జనులు, తనకు (విష్ణువునకు) జౌరసులుగా, శిష్యులుగా సుప్రసిద్ధులని వక్కాణించినట్లు స్పష్టముగా నున్నది. 'బ్రహ్మచారి విష్ణ్వర్చనకర్హుడు" అని ఈ గ్రంథము చెప్పుచున్నది. విష్ణుపూజ ద్వివిధమనీ, 1. సాకారము, 2. నిరాకారము అనీ, వీనిలో సాకారమైన విగ్రహారాధనమే శ్రేష్ఠమనీ స్పష్టీకరింపబడినది. విష్ణ్వర్చనము సకామము, అకామము అగుటయేగాక, ఐహికమును, ఆముష్మికమునుగూడా కలిగించునని యిందు కానవచ్చును. "శ్రీయః పతికి రెండు రూపములనీ, 1. చరము, 2. అచరము అనీ మొదటిది అర్చకుడేయనీ, అతడావాహనము చేసిన తరువాతనే అచరము (విగ్రహము) నకు మూర్తిమత్త్వము కలుగుననీ క్రియాధికారము వక్కాణించుచున్నది. మరియు "ధృతకౌతుకైక్యార్చనమే ధృవార్చనమనీ, ధృవబేరమునకనురూపముగానే కౌతుక బేరమును కల్పింపవలెననీ, యజ్ఞమొకటియేయైనను దక్షిణాదులైన పంచాగ్నులెట్లో, దేహమొక్క దానియందే పంచవాయువులున్నట్లు, అట్లే, విమానమొక్కదానిలోనే ధృవ, కౌతుక, ఉత్సవ, స్నపన, బలి బేరములైదును తప్పక ఉండవలెననీ ఈ గ్రంథము నిర్దేశించుచున్నది. "ద్వి విధమగు ఆలయార్చన విధానములలో వైదికమైన వైఖానసము గ్రామాదులలో (ఆలయములలో), గృహములలోను చేయదగును. తాంత్రికమైన పాంచరాత్రికమును నదీతీరమునందుగాని, గిరిశిఖరమునగాని, జనసంచారము లేనిచోట గాని చేయవలెనేగాని ఎన్నడును గ్రామాదులలో దానిని చేయరాదు" అని క్రియాధికారము నిష్కర్ష చేసినది. "చక్షుః ప్రీతికరణాత్, మనసో హృదయస్యచ ప్రీత్యాస అజాయతేభక్తిః భక్తస్యసులభో హరిః" అని దేవతామూర్తి యెట్లుండవలెనో, తత్ఫలితమెట్టిదో ఈ గ్రంథములో వివేచింపబడినది. ఈ యంశములేగాక, క్రియాధికారములో కర్షణాది ప్రతిష్ఠాంతముగా జేయదగిన క్రియాకలాపములు, ఉత్సవ విశేషములు, ప్రాయశ్చిత్తములు, మున్నగు పెక్కు విశేషములు 39 అధ్యాయముల యందు చాల విస్తారముగా వ్యవస్థీకరింపబడియున్నది.

దేవాలయములు - నృత్తము

(గత సంచిక తరువాయి)

ప్రాయశ్చిత్త విభాగః

- శ్రీ. P.V.S.S.R.జగన్నాధాచార్యులు
ద్వారకాతిరుమల

23. అష్ట షష్టితమ :	411	ఉత్సవ ప్రాయశ్చితం ధ్వజారోహణ	భేరీతాడనే హీనే రౌద్రం వ్యాహృతీ ర్మహా వ్యాహృతీశ్చహుత్వా భేరీ తాడనంకారయేత్
	413	అర్చనాదౌ	నృత్తే గేయే చ హీనే వైష్ణవం స్తోత్రే హీనే బ్రాహ్మం సారస్వతం భక్తైః పరిపృతే హీనాయాం వారుణం వైష్ణవం.....
	415	గాయకాది పతనే	గాతుర్నర్తుశ్చ పతనేచ శ్రీదైవత్యం వైష్ణవంచ, వాదకానాం పతనే బ్రాహ్మం రౌద్రంచ ఆచార్యాదీనాం పతనే సంక్షోభే చా ఒఒర్షం వైష్ణవంచ
24. చతుస్సప్తతితమః	466	పవిత్రారోపణం వేదాధ్యయనం పుష్పాంజలి	అష్టాక్షరం ద్వాదశా ఒక్షరం విష్ణ గాయత్రించ జపన్ పుష్పాంజలిందత్వా నృత్త గేయ వాద్యైశ్చ రాత్రి శేషం వ్యపోహ్య
	469	నిత్యార్చనాయాం న్యూనాతిరిక్త ప్రాయశ్చిత్తం.	విష్ణ సూక్తేన పయోదధి ఘృత లాజైర్యుక్త ముపజుహ్వాహుత్వా ఒగ్ని మానమ్య నృత్తై ర్గేయేశ్చ రాత్రి శేషం వ్యపోహ్య

ఈ నృత్త విధానము శివాల ులలో వేరుగాను, విష్ణ్వాలయములలో వేరుగాను, ఇతర దేవాలయములలో వేఱుగాను యున్నది. ప్రస్తుత కాల మానపరిస్థితులలో ఈ కళను అభివృద్ధి పరచలేకున్ననూ, ఆ కళకు సంబంధించిన విషయములు మరుగున పడిపోకుండా చూడవలసి యున్నది.

పాత దేవాలయములలో కుడ్యములపైనను, స్తంభములపైనను. నృత్త భంగిమలు ఎన్నియో చెక్కబడియున్నవి. వాటిని దక్షిణాదిలో నేటికినీ చూడవచ్చును.

ఆగమ శాస్త్రములో చెప్పబడిన నృత్త గేయ వాద్యములలో నృత్త గేయములు రెండునూ యిప్పుడు కానరావు. వాద్యము మాత్రము కొనసాగుచున్నది. కొన్ని ఆలయములలో వాద్యకారులు వారికిచ్చిన మాన్యములమ్ముకొని ఆ వృత్తి చేయుట లేదు. శ్రీ అన్నమాచార్యుల వారు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిపై ఎన్నో పాటలు పాడి వాగ్గేయ కారులుగా ప్రసిద్ధి నొందిరి.

ప్రస్తుతమున్న దేవాలయ పరిపాలనా పద్ధతి, భక్త జనుల రద్దీ, యితర కారణముల వల్ల శాస్త్ర పరమైన ఈ కళ అంతరించిపోయినది. ప్రస్తుత పరిస్థితులలో ఇతర ఉపచారములు నశించి పోకుండా కాపాడుకోవలసి యున్నది.

ఈ కళ శ్రీనటరాజ రామకృష్ణ వంటి మహానుభావులు కృషిచేసి ఏయే నాట్య విధానముతో ఏయే కైంకర్యమును ఆచరించెడివారో తెలియపరచిన బాగుండునని ఆశిస్తూ ఈ వ్యాసమును ముగించుచున్నాను.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

దేవాదాయ ధర్మాదాయ శాఖ

హైదరాబాదు

1997 డిసెంబరు, 13 మరియు 14 తేదీలలో జరుపబడు పరీక్షలు విషయమై ఈ క్రింది విషయము కూడా అభ్యర్థులు గమనించగలరు.

"ఆగమ (అర్చక) పరీక్షలు వ్రాయు అభ్యర్థుల సౌకర్యార్థము ఈ క్రింది కేంద్రములలో కూడా పరీక్షలు జరుపబడును.

ఇంతకు ముందు ఏర్పాటు చేసిన కేంద్రములకు ఇవి అదనముగా ఏర్పాటు చేయడమైనది.

1. నరసరావుపేట గ్రామము (గుంటూరు జిల్లా) ఎస్.ఆర్.కె. ఓరియంటల్ కాలేజి
2. తెనాలి (గుంటూరు జిల్లా) శ్రీ వివేకానంద విద్యానికేతన్ హైస్కూలు, నందులుపేట, తెనాలి.
3. శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానము, ద్వారకా తిరుమల, పశ్చిమగోదావరి జిల్లా,

సం/ **జి. కృష్ణమూర్తి**
అదనపు కమీషనరు మరియు
ఆగమ (అర్చక) పరీక్షల కంట్రోలర్

వైఖానస తాంబూలములు

★ కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామివారి దేవాలయంలో ది 18-8-97 న గుడ్లవల్లేరు మండల వైఖానస సంఘంవారు శ్రీ వికనసాచార్య జయంతిని జయప్రదముగా జరిపిన సందర్భముగా కార్యదర్శి డాక్టర్ అగ్నిహోత్రం ఫణి గోపాల్‌గారు శ్రీ వైఖానస పత్రికకు వికనస తాంబూలం రు. 58-00 లు సమర్పించిరి.

★ తూర్పు గోదావరి జిల్లా మామిడికుదురు వాస్తవ్యులు స్వర్గీయ సుదర్శనం రామానుజాచార్యులుగారు రచించిన **"ఆరోగ్యదీపిక"** అనుగ్రంథమును, వారి కుమారులు ముద్రించి, ది 18-9-97 న మామిడికుదురులో "శిశుప్రాణదాత" డా॥ పెద్దింటి సీతారామ భార్గవ - కోరుకొండవారిచే ఆవిష్కరింపజేసి, మామిడికుదురులో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామివారికి కృతి సమర్పణ గావించిన సందర్భములో గ్రంథకర్తకుమారులు అనంతాచార్యులు, పళ్లమాచార్యులు, వెంకట సుబ్రహ్మణ్యంలు, శ్రీ వైఖానస పత్రికకు రు. 50 లు సమర్పించిరి.

★ కృష్ణాజిల్లా, విజయవాడ వాస్తవ్యులు డాక్టర్ రొంపిచర్ల లక్ష్మీనరసింహాచార్యులుగారి షష్ట్యబ్దపూర్తి సందర్భముగా ది 2-10-97 న వారి కుటుంబ సభ్యులు, సోదరులు కలసి, వైదిక కార్యక్రమములు జయప్రదముగా జరిపించిన సందర్భముగా శ్రీ వైఖానస పత్రికకు వికనస తాంబూలం రు. 116 లు సమర్పించిరి.

★ కృష్ణాజిల్లా, మచిలీపట్నం వాస్తవ్యులు శ్రీమాన్ తమిరిశ నరసింహాచార్యులు, శ్రీమతి వసుంధరాదేవిల దౌహిత్రుడు - శ్రీమాన్ దీవి పార్థసారధి శ్రీమతి పద్మజల పుత్రుడు చి॥ ప్రణవ అయ్యంగార్ నామకరణోత్సవము ది 4-10-97 జరిగినది. ఈ సందర్భములో శ్రీ వైఖానస పత్రికకు వికనస తాంబూలము రు. 58 లు సమర్పించిరి.

★ ప్రకాశం జిల్లా స్వర్ణ గ్రామస్థులైన శ్రీమాన్ ఆళహరి వెంకట రమణాచార్యులు - అన్నపూర్ణమ్మల మనుమడు, చి॥రఘునాధాచార్యులు-సుధారాణిల కుమారుడు చి॥ లక్ష్మీవల్లభాచార్యులు బారసాల. ది. 28-8-97న జరిగిన సందర్భములో శ్రీ వైఖానస పత్రికకు వికనస తాంబూలము రు. 58 లు సమర్పించిరి.

★ పశ్చిమ గోదావరి జిల్లా, అయిభీమవరం వాస్తవ్యులైన శ్రీమాన్ సుదర్శనం వెంకటలక్ష్మీనరసింహవరప్రసాద్ ఆచార్యులుగారి తల్లిగారైన స్వర్గీయ సుదర్శనం శేషవేణమ్మగారి 13 వ వర్ధంతి, ది 18-8-97 న జరిపిన సందర్భములో వారి కుమారులు, సత్తిబాబు, శ్రీనుబాబు, అంజిబాబులు, శ్రీ వైఖానసయూత్ ఫోరం - భాగ్యనగర్ శాఖవారి ద్వారా శ్రీ వైఖానస పత్రికకు రు. 58 లు సమర్పించిరి.

★ పశ్చిమ గోదావరి జిల్లా, అయి భీమవరం వాస్తవ్యులైన శ్రీమాన్ సుదర్శనం వెంకట లక్ష్మీ నరసింహ వరప్రసాదాచార్యులువారి తండ్రిగారు స్వర్గీయ సుదర్శనం రామానుజాచార్యులు గారి 18 వ వర్ధంతి ది 23-9-97 న జరిపిన సందర్భములో వారి కుమారులు సత్తిబాబు, శ్రీనుబాబు, అంజిబాబులు శ్రీ వైఖానస యూత్‌ఫోరం - భాగ్యనగర్‌శాఖ వారిద్వారా శ్రీ వైఖానస పత్రికకు రు. 58 లు సమర్పించిరి.

సుప్రీంకోర్టు తీర్పువల్ల జటిల సమస్యగా మారిన అర్చక సమస్యకు శాశ్వత పరిష్కార మార్గము

-శ్రీమాన్ దీవి రామకృష్ణమాచార్యులు, బి.ఏ. (ఆనర్స్)
ప్రధాన కార్యదర్శి, అర్చక సేవాసమితి (Regd), తెనాలి.

సుప్రీంకోర్టు 19-3-96 మరియు 9-5-97 న వివిధ అర్చక సంఘాలవారు దేవాదాయ చట్టాలలోని సెక్షన్లు 34, 35, 37, 39 మరియు 144 రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలు చేసిన రిట్ పిటీషన్ల పై తన తీర్పును చెప్పుచూ పై సెక్షన్లు రాజ్యాంగరీత్యా చెల్లుతాయని విస్పష్టంగా ప్రకటించియున్నది. అనగా ఈ తీర్పు వల్ల ఈ రాష్ట్రంలోని 33 తరాల హిందూ దేవాలయాలలోని అర్చకులు, ఇతర సర్వీసుదారులు, సేవకులు అనాదిగా అనుభవిస్తూ వున్న వంశపారంపర్య హక్కులు, ఆస్తిహక్కులు, ఇంకా పలురకములైన సౌకర్యములను, గౌరవములను రాయితీలను 28-5-87 నుండి చట్టరీత్యా కోల్పోయారు. ఈ అసాధారణమైన తీర్పు వల్ల ఎన్నో తరములనుండి అనూచానంగా వస్తున్న స్థిరమైన వ్యవస్థ హఠాత్తుగా కుప్పకూలిపోయిన మాట వాస్తవం.

ఇంత హఠాత్తుగా ఈ మార్పు సంభవించుటకు కారణమేమనగా సుప్రీంకోర్టు దేవాదాయ చట్టంలో (30/87లో) నూతనంగా ప్రవేశపెట్టబడిన మతపరమైన వ్యవస్థలో సంస్కరణలను పరిశీలించి ఆ సంస్కరణలకు చట్టబద్ధతను కల్పించే అధికారం అంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి భారత రాజ్యాంగ చట్టంలోని 25 వ అధికరణ క్రింద వున్నదని సుప్రీంకోర్టు ఉద్ఘాటించినది. కాని సుప్రీంకోర్టు వారు ఈ తీర్పు నిచ్చే సమయంలో హిందూ ఆలయ వ్యవస్థకు మూలాధారమైన ఈ దిగువ పేర్కొనబడిన 8 రకములైన అంగముల మధ్య వుండవలసిన అవినాభావ సంబంధమును గుర్తించుట చాలా ముఖ్యమైన అంశము అనే వాస్తవాన్ని విస్మరించినది. ఈ విస్మరణ వల్ల హిందూ ఆలయ వ్యవస్థ సుస్థిరతకే ముప్పు వాటిల్లినదని చెప్పకతప్పదు.

సుప్రీంకోర్టు గుర్తించకుండా విస్మరించిన ప్రధానాంగములు యివి. 1) దాత (వ్యవస్థాపకుడు) 2) దేవాలయం 3) దైవము 4) దానము 5) అర్చకుడు - ఇతర సర్వీసుదారులు 6) సర్వీసులు 7) దిట్టము - ప్రతిఫలం చెల్లించే విధానం 8) మేనేజ్‌మెంట్. ఇవి అన్నీ కలసి ఒకే సముదాయముగా భావించవలయును. వీని మధ్యగల సన్నిహిత సంబంధాన్ని ఎట్టి పరిస్థితులలోను విడదీయరాదు. అలా చేస్తే ఆ యా అంగముల మధ్య వుండవలసిన సమతుల్యమునకు విఘాతం యేర్పడుతుంది. సుప్రీంకోర్టు తీర్పువల్ల అనాదిగా సుస్థిరంగా నెలకొనివున్న పురాతన వ్యవస్థ సమూలంగా అంతరించిపోయినది.

జీర్ణమైన పాత వ్యవస్థ స్థానంలో ఒక నూతన వ్యవస్థను నెలకొల్పుటకుగాను సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం, అర్చకుల కొరకై వేతన వ్యవస్థను, దేవాలయ సిబ్బంది మరియు అర్చకుల సంక్షేమమునకై ఒక సమగ్ర పథకమును రూపొందించుటకై రెండు కమిటీలు తయారుచేసిన నివేదికలను స్వల్ప మార్పులతో ఆమోదించి, తన ప్రతిపాదనలను, సుప్రీంకోర్టు ఆమోదమునకై నివేదించినది. ఈ ప్రతిపాదనలపై సుప్రీంకోర్టు తన తీర్పును 9 5-97 న ప్రకటించినది.

సుప్రీంకోర్టు తీర్పు - పాత వ్యవస్థ స్థానంలో నూతన వ్యవస్థను ప్రవేశపెట్టుటకై ఉద్దేశించబడినది. అర్చకుల నియామకం సెక్యులర్ వ్యవహారం కనుక ఆ విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకొని వంశపారంపర్య వ్యవస్థను రద్దుపరచి మొత్తం వ్యవస్థ సంస్కరించే అధికారం ప్రభుత్వానికి వున్నదని మన రాష్ట్ర ప్రభుత్వంవారి వాదన. ఆ వాదనతో సుప్రీంకోర్టు ఆమోదించినది. యదార్థమునకు దేవాలయ వ్యవస్థలో ప్రధానమైన అంగముల నిర్మాణం సంబంధిత వ్యక్తుల మత విశ్వాసాలు, వారి ఆధ్యాత్మిక భావాలు, మానవ జీవిత విలువలపై వారికున్న అభిమతాలపై ఈ వ్యవస్థ ఆధారపడివున్నది. ఈ అంశాల నన్నిటిని రెగ్యులేట్ చేసే అధికారము రాజ్యాంగంలోని 25, 26, అధికరణాల క్రింద లౌకిక ప్రభుత్వానికి లేదు.

ప్రజలు చెల్లించే పన్నులనుండి వచ్చే ఆదాయాన్ని, దేవాలయ వ్యవస్థ నిర్వహణకు వినియోగించే అధికారం ప్రభుత్వానికి లేదని రాజ్యాంగంలో 27 వ అధికరణలో స్పష్టంగా పేర్కొనబడినది. అ కారణంచే అర్చకుల వేతనాలను ప్రభుత్వం ఖజానానుండి, తీసి అర్చకులకు చెల్లించే వీలు లేదు. నిజము చెప్పవలెనన్నచో అర్చకులకు చెల్లించే ప్రతిఫలాన్ని దేవాలయాలకు వివిధ మార్గాలద్వారా వచ్చే ఆదాయంనుండి చెల్లించాలి. ఇట్టి ఆదాయంలో భూ రూపమైన, వస్తు రూపమైన, ద్రవ్యరూపమైన వనరులు వుండుటవల్ల వాని విలువ మార్కెటు రేటుతో సమానంగా వుండుట వల్ల, జీవన వ్యయ సూచికకు అనుగుణంగా వుండే విధంగా అర్చకులకు చెల్లించే ప్రతిఫలాన్ని తరచుగా మార్పు చేయవలసిన అగత్యం వుండదు. కాని ద్రవ్యరూపమైన నెలసరి వేతనాలను అర్చకులకు చెల్లించే పక్షంలో, ఆ వేతనాలను జీవన వ్యయ సూచికను బట్టి తరుచుగా మార్చవలసి వుంటుంది. ఈ విధంగా చేయుటకు రాజ్యాంగంలోని ఈ 27 వ ఆర్టికల్ వల్ల అవరోధం యేర్పడుచున్నది. విలువలేని ద్రవ్య రూపంలో వేతనం ఎంత సంపాదించినా, అట్టి వేతనం వల్ల అర్చకులకు సుఖజీవనం జరుగదు. సుఖజీవనం లభించని కారణంగా అర్చకులు తమ సేవలను సమర్థవంతంగా నిర్వర్తించలేదు. అర్చకుల సేవల ప్రమాణం పడిపోతే ఆలయాలలో జరిగే పూజా విధానంలో శక్తి వుండదు. శక్తి లేని పూజా విధానంలో భక్తులకు నమ్మకం పోతుంది. భక్తుల నమ్మకం కోల్పోయిన తర్వాత

దైవమునకు చేసే పూజలు వ్యర్థమగుటలో ఆశ్చర్యం లేదు. చిట్టచివరకు దేవాలయ వ్యవస్థ విలువ అంతరించిపోతుంది. ఈ పరిస్థితిని భక్తులు సహించలేరు. అనగా సుప్రీంకోర్టు తీర్పువల్ల నూతనంగా ఆవిర్భవించనున్న వ్యవస్థ సుస్థిరంగా నిలువదన్నమాట.

ఈ కారణముల వల్ల అనాదిగా ప్రస్తుతం దేవాలయాలలో అనుసరించబడుచున్న వ్యవస్థ కాలపరీక్షల నెదుర్కొని ఇంత సుదీర్ఘకాలంనుండి సుస్థిరంగా వెలుగొందుచున్నది. సంస్కరణల పేరుతో దేవాలయ వ్యవస్థ చట్టపరంగా చేసిన మార్పులవల్ల ఈ దుస్థితి యేర్పడినది. ఈ సంక్షోభకరమైన పరిస్థితిని చక్కపరచుటకై, దేవాదాయ చట్టం 30/1987 ను సమూలంగా మార్చి ఒక సమగ్ర చట్టం పవిత్ర ఆగమశాస్త్రములలోని విలువైన సూత్రముల కనుగుణముగా రూపొందించి, సదరు చట్టంను రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టి సభ ఆమోదము పొందు విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలను సత్వరమే తీసుకొనగలదని ఆశిద్దాం.

ప్రకటన

శ్రీ వైఖానస కల్ప సూత్రమును బహుళ ప్రచారము చేయవలయునని సంకల్పము. ఎవరైననూ వైఖానసులు స్మార్తసూత్రము ఏడు ప్రశ్నలు కంఠస్థము చేసినచో అయిదు వందల రూపాయలు మరియు ధర్మ సూత్రము నాలుగు ప్రశ్నలు కంఠస్థము చేసినచో రెండు వందల రూపాయలు, మొత్తము 11 ప్రశ్నలు కంఠస్థము చేసినచో ఎనిమిది వందల రూపాయలు పారితోషికము యివ్వబడును. మే (1998) నెలాఖరులో ఈ పరీక్షలు రెండు లేక మూడు రోజులు తిరుమలలో నిర్వహించబడును. మౌఖికరముగా పుస్తకము చూడకుండా ఎక్కడ అడిగితే అక్కడ స్పష్టముగా ఒప్పచెప్పవలసియుండును. ఆసక్తితో కల్ప సూత్రము పఠించి ప్రచారము చేయండి. పుస్తకములు కావలసిన వారు శ్రీ వైఖానస మహామండలి విజయవాడ వారి వద్ద ధరకు తీసుకొనవచ్చును.

తిరుమల
18-10-97

కార్యదర్శి
శ్రీ వైఖానస సిద్ధాంత వివర్ధినీ సభ

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ కార్యక్రముల

సమీక్ష

ఈ మాసము సంపాదకీయములో సభవారు నిర్వహించిన లేక నిర్వహించుచున్న కార్యక్రమములు చూపబడినవి. అయితే అన్నీ విజయాలేనా అనే ఆలోచన రావచ్చును. కొన్ని కార్యక్రమములు చేయలేకపోయిన విషయం కూడా తెలుసుకోవలసి వున్నది. పత్రికా ముఖంగా వెలువరించిన ఈ దిగువ కార్యక్రమములు జరుగలేదు లేదా అసంపూర్తిగా నిలిచిపోయాయి.

1. శ్రీ వైఖానస పత్రికకు రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్ పేపర్సు, ఢిల్లీవారు యిచ్చిన రిజిస్ట్రేషను నెంబరును పూర్వపు ప్రచురణకర్తల వద్దనుంచి తెలుసుకొనుట.
2. SVDSV సభ జీవిత సభ్యులలో చాలమంది పత్రిక చందాదారులుగా చేరలేదు.
3. పత్రికకు ప్రకటనలు సంపాదించలేకపోవుట.
4. శ్రీ విఖనసాచార్యులవారి తిరునక్షత్రము / జయంతి / అవతరణోత్సవములు జరుగు ప్రదేశములు సంఖ్యాపరముగా పెరుగలేదు.
5. శ్రీ ఆచార్యులవారి జయంతికి "కోవిలాళ్వారు తిరుమంజనము" జరిపినట్లు 1997 లో వివరములు రాలేదు.
6. ఆగమ గ్రంథముల వ్రాతప్రతుల సేకరణ (అముద్రిత గ్రంథములు) సంపూర్ణము కాలేదు.
7. పాఠశాలల విధానముపై, వాటి సిలబసుపై సూచనలు ఒకటి, రెండు మాత్రమే వచ్చినవి.
8. ఆగమ పరీక్షలకు కావలసిన పాఠ్యగ్రంథముల వివరములు పండితుల వద్ద నుంచి కోరబడినవి. ఆ గ్రంథములు తయారుచేయుటలో అవకాశము గలవారు వారి చిరునామా వ్రాయవలసినదిగా కోరబడినది. దీనిపై సమాధానములు లేవు.
9. శ్రీ వైఖానస వృద్ధ పండిత పెన్షన్ స్కీముపై అభిప్రాయములు, సలహాలు రాలేదు. రెండు మూడు దరఖాస్తులు మాత్రము వచ్చినవి.
10. వైఖానస అర్చకుల వివరములు కోరుతూ విన్నపము చేయబడినది. ప్రకాశం జిల్లానుంచి పూర్తి వివరములు వచ్చినవి. గుంటూరు, గోదావరి, నల్గొండ జిల్లాల నుంచి వివరములు లేకున్ననూ సమాధానము వచ్చినది. మిగతా జిల్లాల విషయమై సమాధానము రాలేదు.
11. పత్రికకు వైఖానస శాస్త్ర విషయములపై వ్యాసములు కోరబడినవి. అవి చాల తక్కువగా వచ్చుచున్నవి. ఎన్నో అంశములపై ఎందరైననూ వ్రాయగల అవకాశము కలదు. కాని వ్రాసి పంపేవారు తక్కువగా యున్నారు.

12. విఖనస జయంతినాడు ఆర్థిక వసతి గల వారిని బీద సాదలకు అన్నదానము చేయవలసినదిగా విజ్ఞప్తి చేయబడినది. జరిగినట్లు ఎవరూ వ్రాయలేదు.

13. వైఖానసాగమ గ్రంథములు ఎవరెవరి వద్ద ఏ యే గ్రంథములు గలకు దొరకునో తెలిపిన పత్రికలో ప్రకటించగలమని తెలిపినాము. ఎవ్వరూ ఒక్క జాబు కూడ వ్రాయలేదు.

14. వైఖానసాగమ గ్రంథములు ప్రచురించినవారు ప్రస్తుతము లభ్యమగుచున్న పుస్తకముల కాపీ ఒక్కొక్కటి తిరుమలలో ఆశ్రమములో గల లైబ్రరీకి పంపవలసిందిగా కోరినాము. ఒక్క పుస్తకము కూడా ఎవరూ ఉచితముగా పంపలేదు.

15. వైఖానస మండలులు, సంఘాల వారందరికీ దగ్గర కావాలనే ఉద్దేశ్యముతో వారి వారి సంఘాల వివరములు, అడ్రసులు పంపమని కోరినాము. కొన్ని సంఘాల కార్యక్రమమునకు సంబంధించిన ఆహ్వానములు వచ్చుచున్నని. కాని ఏ సంఘమువారు వారి ఖచ్చితమైన అడ్రసుగాని, వివరములుగాని ఇంతవరకు పంపలేదు.

16. వైఖానస దేవాలయ చరిత్రలు వ్యాసరూపముగా పంపమని కోరియున్నాము. రెండు, మూడు తప్ప ఎవ్వరూ ఈ వ్యాసములు పంపలేదు.

17. చెన్నకేశవ, రాజగోపాల, గోవర్ధన, జనార్ధన, రంగనాయక స్వామి వగైరా ఆలయములలో ప్రత్యేకించి అష్టోత్తర శతనామములున్నచో వాటిని పంపవలసిందిగా కోరినాము. ఒక్కరు కూడ సమాధానం వ్రాయలేదు.

18. వైఖానసాగమ విశేషములను, యితర విషయములను చిన్న చిన్న పుస్తకములుగా ప్రచురించుటకు సలహాలు, పండితుల సహకారము కోరుచూ విజ్ఞప్తి చేయబడినది. సమాధానము యింతవరకూ రాలేదు.

19. శ్రీ విఖనసాచార్యులవారి వర్ణచిత్రములు తిరుమల ఆఫీసులో విక్రయమునకు వుంచబడి అందరికీ తెలుపబడినది. సంవత్సర కాలములో పదిహేను చిత్రములు మాత్రమే అమ్మకమైనవి.

20. ఆ యా చోట్ల గల ఆచార్యుల వారి విగ్రహములు ఫోటోలు తీసి సభవారి కార్యాలయము, తిరుమలకు పంపిన ఒక ఆల్బమ్‌లో పెట్టి వచ్చినవారికి చూపించబడునని విజ్ఞప్తి చేయబడినది. ఒకటి, రెండు ఫోటోలు మాత్రమే యింతవరకు వచ్చినవి.

21. వైఖానసాగమ గ్రంథ ముద్రణకు విరాళములు కోరబడినవి. యింతవరకూ విరాళములు రాలేదు.

22. ది 6 - 11 - 96 తుపాను దెబ్బతిన్న కోనసీమలో సహాయార్థము బహుళముగా విరాళములు శ్రీ సీతారామ భార్గవగారికి పంపవలసినదిగా కోరబడినది. ఒకటి, రెండు జిల్లాలలో తప్ప మిగతావారి వద్దనుంచి చాల తక్కువ / అసలు లేటుగా విరాళములు పంపబడినవి. వైఖానస సోదరులు ఆపదలోయున్నప్పుడు ఏ యే సంఘాలవారెంత సహాయపడినదీ ఆలోచించవలయును.

23. పత్రిక చందాలు ఎంతోమంది ఎన్నోచోట్ల కృషి చేయగా 18 నెలల కాలములో 900 సంఖ్యకు చేరినది. పత్రిక ప్రారంభమునాడు 600 మంది చందాదారులున్నారు.

24. వైఖానస సంఘాలు / సంస్థలు / మెంబర్లు తప్పనిసరిగా 15 రోజులు లేదా నెలకొక్కసారి ఆ యా ప్రాంతములో కలుసుకుని అవగాహన పెంచుకొనుట అవసరమని విజ్ఞప్తి చేయబడినది. దానికి పారితోషికము పంపగలమని తెలుపబడినది. అట్లు సమావేశములు జరుపునట్లుగా యింతవరకు సమాచారము అందలేదు.

25. తిరుమల తిరుపతి దేవస్థానం వారు ప్రకీర్ణాధికారము, యజ్ఞాధికారము అచ్చు వేసినారు. రెండు మాసములుగా పది కాపీలు మాత్రమే అమ్మకమైనవి. లోగడ శ్రీ వైఖానస మహామండలి, విజయవాడవారు 1987 లో శ్రీ వైఖానస స్మార్తసూత్రమును నృసింహవాజపేయ భాష్యముతో వేసినారు. యింతవరకు అవి అమ్ముడుపోక చాలా పుస్తకాలు అట్లాగే వున్నవి.

ఈ పై సమీక్ష ఎందుకు వ్రాయవలసివచ్చిందంటే వైఖానస సోదరులలో గ్రంథములపైన, వ్యాసములపైన, రచనలపైన, వాటిని చదవాలనే కుతూహలముపైన గల శ్రద్ధాసక్తులు తెలుసుకొనుట కొఱకే. అన్ని రంగాలలో మంచి పేరు ప్రఖ్యాతులు గడిస్తున్నారు. సన్ధ్యావందనము చేయమనో, నిత్యాగ్ని వుండాలనో, బొట్టు పెట్టుకోవాలనో, నామధేయమును బట్టి తెలుసుకోవాలనో సనాతనులు, పెద్దవారు కోరుచుండవచ్చును. కాని ఏ యిబ్బంది లేని గ్రంథ పఠనము చేయమనియూ విషయములు తెలుసుకోవలసినదిగాను ఈ సభవారు అందరినీ సవినయముగా కోరుచున్నారు. ఆ ఆసక్తి లేనినాడు చేసిన కృషి / చేస్తున్న కృషి, పత్రికను ప్రచురించుట అంతయూ నిరాశాజనకమేనని మనవి చేస్తున్నాను.

ఈ సమీక్ష ఆత్మావలోకనము కొరకు వ్రాసినదేగాని ఎవరినీ తప్పు పట్టాలని వ్రాసినది కాదు. అట్టి భావము ఎవరికైనా కల్గినచో మన్నించవలయును.

తిరుమల
18-10-97

D. వికనసాచార్యులు
కార్యదర్శి
శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధినీ సభ

GOVERNMENT OF ANDHRA PRADESH

ABSTRACT

Endowments Department - Superme Court - Judgement in the Petition No. 638/87 and other transfer cases - Approval of the order of Supreme Court regarding rationalisation of the pay scales of Archakas of the temples other than Tirumala Tirupati Devastanams - Orders - Issued.

REVENUE (ENDTS. I) DEPARTMENT

G.O.Ms. NO. 858 Dated : 8.10.1997

Read the following :

1. Judgement of Superme Court in W.P. No. 638/87 filed by Sri A.S. Narayana Deekshitulu and others dated.19.3.1996
2. G.O.Ms.No. 688. Rev. (Endts. I) Deptt.. dt. 17.5.96.
3. G.O.Rt. No. 1023, Rev. (Endts.I) Dept.. Dt. 10.7.96
4. Report of the Committee dated 4.10.96
5. Judgement of Supreme Court of India dated 9.5.97 in I.A.No. 3 in W.P (C) No. 696 of 1987.

* * *

ORDER :

In the reference Ist read above, the Hon'ble Supreme Court of India has upheld the validity of Sections 34, 35, 37, 38 and 144 of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act., 1987 (Act 30 of 1987) and has observed that if the hereditary rights are abolished, all the archakas of 24,440 small category tamples would be deprived of their livelihood and also suggested that the principle in fixing the scales of pay and method of paying of salaries introduced in the rules required to be adjusted. The Hon'ble Superme Court inter-alia, directed theGovernment of Andhra Pradesh to constitute a Committee consisting of the following members to go into the rationalisation of pay scales in different temples :

1. Joint Secretary to Government, Revenue (Endowments) Department.
2. Deputy Secretary to Government. Finance and Planning (F.W) Department.
3. Joint Commissioner, Endowments Department, Hyderabad.

2. In the reference 2nd read above, the Government accordingly constituted a committee with the directions that the Committee shall go into the rationalisation of pay scales of Archakas in different temples and to modify for payment of salaries to them.

3. In the reference 3rd read above, the following terms and references were given to the committee :

1) to rationalise the pay scale of all the archakas in different temples :

2) to specify the modality for paying salary to them :

3) to fix cadre strength of archakas and indicate guidelines for any increase or decrease of cadre strength linked to the financial status of the institutions : and

4) to advise on all such other relevant matters Government to the issues involved.

4. In the reference 4th read above, the committee recommended the rationalisation of pay scales and also fixation of cadre strength in respect of the temples falling under clause (a) and (b) of section 6 of the said Act., subject to the following conditions and principles apart from the otther recommendations :

(a) that in pay scales of the Archakas should be on par with the scales applicable to the Government exployees of the similar cadre :

(b) that the procedure of giving of 8 years and 16 years benefit of pay scales should be made applicable to the Archakas who are on regular time scales as is being extended to the Government employees:

(c) that in cases where the existing cadre strength is less than the cadre strength now fixed by the Committee, the existing cadre strength should be continued and it should not be enhanced :

(d) that in cases where the existing cadre strength is more than the cadre strength now fixed by the Committee, the Executive Authorities of the concerned temples should continue the remaining Archakas with the existing emoluments till they are accommodated in the vacancies caused due to retirement or otherwise and thereafter all such posts should be abolished.

(e) that as when the income of a temple decreases, the cadre strength should also be correspondingly decreased in the respective income groups : and

(f) that the pay scales, Dearness Allowance, House Rent Allowance, C.A and other allowances which are made applicable to the corresponding posts in the Government Services should be made applicable to the posts in the cadre strength of the Archakas recommended by the Committee.

5.With regard to the above recommendations of the Committee, the Government have decided as follows :

"Parity between the pay scales and allowances of the staff of the Endowments institutions and the Government need not be established. Any such parity will not be rational as the scales of pay and allowances of the staff of Endowments institutions are determined by their income and there cannot be any automaticity in the increase of their pay and allowances as and when the Government revises pay

structure to their employees. It is desirable to delink and design seperate service rules and packages of emoluments to suit the Endowments Institutions. Hence, the pay scales and other emoluments with the changed nomenclature of 5 categories of Archakas as approved by the Government are as follows :

Sl. No.	Changed nominclature of Archakas.	Pay scales.
1.	Archaka	: Rs. 1400-30-1640-40-1960- 50-2310-60-2730
2.	Upa Mukhya Archaka :	: Rs. 1600-40-1920-50-2320-60--2800-70-3220
3.	Mukya Archaka	: Rs. 2000-50-2400-60-2880-70-3440-80-3920
4.	Upa Pradhana Archaka	: Rs. 2500-60-2980-70-3440-80- 4080-90-4620
5.	Pradhana Archaka	: Rs. 3000-70-3560-80-4200-90-4920-100-5520

6. The following rates of House Rent Allowance, Dearness Allowance, City Compensatory Allowance are to be adopted subject to revision from time to time :

D.A. : 35.75 %

H.R.A. : 20% in Hyderabad, Secunderabad, Visakhapatnam, Kakinada, Rajahmundry, Eluru, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kurnool, Warnagal and Nizamabad, 12.5 % in the towns where population crossed 50,000 10 % in all other places.

C.C.A. : Pay Range (Basic Pay)	Hyderabad and Secunderabad	Visakhapatnam and Vijayawada
Below Rs. 1745 /-	60	30
Rs. 1745/- and above but below Rs. 2750/-	75	30
Rs. 2750/- and above but below Rs. 3750 /-	120	30
Above Rs. 3750 /-	150	30

6. The Hon'ble Supreme Court in its judgements 5th read above while approving recommendations, as modified and accepted by the Government held as follows :

"The payment of the salary to the Government Servants depends on diverse factors like cost of index etc., Article 27 of the contitution prohibits spending of any expenses for promotion or maintenance of any particular religion or religious denomina-

tion from out of the funds flowing from the public exchequer. Resultantly, constitutional prohibition stands in the way of extending to the Archakas and other office holders such benefits as are granted to the Government servants. Secondly, the salary has a linkage with income derived by the charitable or religious institutions or endowments. As agreed earlier, the salary and other allowances, subject to cadre strength, are required to be maintained and, cadre strength is required to be rationalised based upon the income. In a case where employees of religious staff had to be retrenched conversely on increase of income in any subsequent year or years, the retrenched staff should be reemployed in the order of their seniority, i.e. following the principle of "first go, first come", and continued within the budgetary provisions accordingly"

7. In pursuance of the judgement of Supreme Court, the Government accordingly approve the pay scales and other emoluments as mentioned in para 5 above.
8. The Commissioner of Endowments Department shall implement the pay scales, Dearness Allowance etc. together with the principles of Committee as accepted by Government with effect from 9.5.97. The Commissioner of Endowments Department shall also send necessary proposals for amending the rules under section 35 (3) and 35 (4) of the Act., and also duly incorporating the pay scales as ordered.
9. With regard to the other recommendations of the Committee the decision taken by the Government thereon , action to be taken by the Commissioner of Endowments Department are indicated in the Annexure. The Commissioner of Endowments Department shall send necessary proposals on each item as per the Annexure.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

J. RAMBABU,
PRINCIPAL,SECRETARY TO GOVERNMENT.

శుభశ్రీ కళ్యాణవేదిక

B.Com., P.G.D.C.P. చేసి టైపు హయ్యర్ ప్యాసై , భాగ్యగనర్‌లో ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలో పనిచేయుచున్న, 5 అడుగుల 6 సెం.మీ. ఎత్తు కలిగి, ఎరుపురంగు, భార్గవసగోత్రవరునకు, డిగ్రీ చదివి, ఎరుపు రంగు కలిగి, 24 - 27 సంll ల మధ్య వయసు కలిగిన సత్ సాంప్రదాయం గల వధువు కావలెను.

సంప్రదించవలసిన చిరునామా :

శ్రీ R. B. వాసుదేవాచార్యులు, శ్రీ వికనస ఆశ్రమము,
రింగ్ రోడ్, తిరుమల - 517504.

ద్వాత్రింశదపచారములు

ఆత్రేయ శ్రీనివాసః, రెడ్డిపాలెం

అపచారములనగా దేవుని లేక పెద్దల యెడ చేపిన తప్పులు, లోపములు, హాని అని అర్థములు. ఉపచారములకు వ్యతిరేక క్రియలు. ఉపచారములనగా పూజించుట, సమ్మానించుట సేవ చేయుట అని అర్థము.

వ్యుత్పత్తి: ఉపచర్యతే స్మ, ఉపచరితం. చరగతి భక్షణయోః ఉపపూర్వః పూజాయాం. అనగా ఉపచరించబడినది. అర్చించబడినది అని భావము. శ్రీ పరమాత్మను, లేక దేవతలను గూర్చియు, వారికి అప్పగింపవలసిన ఉపచారముల గూర్చిము, ఉపచార భేదములు, సంఖ్యలు అనగా ఏకోపచారము మొదలు అన్నియు సంహితలయందు వివరముగాగలవు. తెలియజెప్పువారు పెద్దలును కలరు. కాని అపచారముల గూర్చి వివరించువారరుదు. అందువలన భగవద్భక్తులమైన మనమందరము అపచారము లేవియో తెలిసికొను నవసరము గలదు. ఈ విషయముల చదివినవారు మరల యితరులకు కూడా తెలియచెప్పి వారలందరను కూడా అపచార రహితులుగాచేయ ప్రార్థించుచున్నాను. ఇక ఉపచారములు : పుష్ప, గంధ ధూప, దీప, నైవేద్యాదులలో స్పృశ్య, దృశ్య, నైవేద్య, శ్రావ్యములను చతుర్విధ బేధములు గలవు. 1) పుష్ప, గంధ, వస్త్రధారణ, యజ్ఞోపవీత సమర్పణ మొదలగునవి : స్పృశ్యములు (దేవుని బింబమునకు తాకించునవి) 2) దృశ్యములు, ధూపదీపాదులు - ఇవి చూపునవేగాని, ఎన్నడును తాకింపరాదు. 3) నైవేద్యోపచారములు. ఇవి ముఖము దగ్గర (నోటి దగ్గర) ఉంచి శ్రీ స్వామివారికి "నివేదయామి" అని విన్నవించునవి. ("ఆరగించండి" అని ప్రార్థించుట) 4) శ్రావ్యోపచారములు ఇవి వినిపించుట మాత్రమే. చతుర్వేదములు, ఉపనిషత్తులు, శ్రీమద్రామాయణ, భారత, భాగవత, గీతా, కల్ప సూత్రములే కాక యిచట మహర్షివారు "తత్తద్దేశభాషాయాం స్తోత్రాదికం శ్రావయేత్" అని వివరించి యుండుటచే ద్రవిడ దేశమువారు ద్రవిడ దేశమునందు మాత్రము (ద్రవిడ వేదము అని నామాంతరం చెప్పుచున్న "నాలాయిరం" వగైరా ప్రబంధములను) వినిపింపవచ్చును. పంచాంగ శ్రవణము వరకు చేయవలయును. కొన్ని ఆలయములలో యీ సమయమున ఆలయాధికారులు కూడా నిలువబడి శ్రీస్వామి వారికి ఆ రోజు ఆదాయమును విన్నవించుట కూడా కలదు. ఇవన్నియు ఉపచారములు. ఇట్టి ఉపచారార్చనము చేయజాలకపోయినను యీ క్రింద వివరింపబడిన అపచారముల చేయక ఊరకుండినను ఉపచార పూజలొనర్చినంత ఫలములనందు కొనగలరనియే తలపవలసివచ్చుచున్నదని శాస్త్ర సమ్మతము.

ఇక అపచార వివరణం :

శ్లో॥ అపచారాస్తు వివిధాస్తం స్తుయత్నేన వర్జయేత్ ।
అపచారాస్తథా విష్ణో ర్ద్వాత్రింశత్పరికీర్తి తాः॥

తా॥ అపచారముల వివిధములైనవనేకములున్నవి. వానిలో అతి ముఖ్యమైనవి ముప్పది రెండు. విష్ణుదేవునకు కనిసము యీ ముప్పది రెండు అయినను చేయకుండుట లెస్స, శ్రేయస్కరము.

శ్లో॥ యానైర్వా పాదుకైర్వాపి గమనం భగవద్గృహే ।
దేవోత్సవాద్యసేవాచా ఽ ప్రణామశ్చ తదగ్రతః ॥ 1

తా॥ 1) ఆలయ ఆవరణలో మేనా, పల్లకీ, బండ్లు, గుఱ్ఱము మొదలగు వాహనములపై నెక్కియు, పాదరక్షలు, పావుకోళ్లు, చెప్పలు మొదలగు వానిని ధరించి ప్రదక్షిణము చేయుట, 2) దేవోత్సములందు పాల్గొనకుండుట, కనీసము ఊరేగింపు సమయమందైనను (లోగా వ్రాసిన నీరాజన మంత్రార్థము చూడుడు) స్వామిని సేవించి, నమస్కరింపకుండుట, ఎదురుగా నిలబడినప్పుడైనా నమస్కరింపకుండుట.

శ్లో॥ **ఏకహస్త ప్రణామశ్చ తత్పురస్తాత్ప్రదక్షిణమ్॥**
ఉచ్ఛిష్టే చైవచాశౌచే భగవద్వందనాదికమ్ ॥ 2

తా॥ 3) ఒక చేతితో నమస్కారము చేయుట 4) దేవునికెదురుగా మనము ప్రదక్షిణము చేయుట (ఆలయమునకు మాత్రమే చేయవలయును) 5) తానుగాని, యితరులుగాని తినగా మిగిలిన పదార్థముల నివేదన చేయుట 6) మల మూత్రముల వదలి శుభ్రము చేసుకొనకయు, జాతాశౌచము, మృతాశౌచములతోను దేవునకు నమస్కరించుట,

శ్లో॥ **పాదప్రసారణం చాగ్రే తథా పర్యంక బంధనమ్ ।**
శయనం భోజనం చాపి మిథ్యా భాషణమేవచ ॥ 3

తా॥ 7) భగవానునికెదురుగా కాళ్లు చాపి కూర్చుండుట, పరుండుట, రెడ్డిగము (కాలుపై కాలు వేసి కూర్చుండుట) 8) మంచములు వేసుకుని పరుపులు వేసుకొనియు, కుర్చీలు, ఎత్తైన పీటలు మొదలయిన వానిపై కూర్చుండుట, 9) ఆలయములో పరుండుట, 10) భోజనములు చేయుట, 11) అబద్ధములాడుట.

శ్లో॥ **ఉచ్చై ర్భాషా, వృథాజల్పో రోదనానిచ నిగ్రహః ।**
నిగ్రహానుగ్రహౌ చైవ, స్త్రీ నృషు క్రూర భాషణమ్ ॥ 4

తా॥ 12) భగవానునెదుట పెద్ద కేకలు పెట్టుట, 13) వృథాగా దుర్భాషలాడుట, 14) ఏడ్చుట, 15) ఒకరి యెడ ప్రేమగా మాట్లాడుట, 16) ఇతరుల ద్వేష భాషలాడుట, 17) స్త్రీ పురుషులను దుర్భాషలాడి అవమానించుట,

శ్లో॥ **కంబళావరణం చైవ పరనిందా పరస్తుతిః ।**
అశ్లీల భాషణం చైవ హ్యధో వాయువిమోచనమ్ ॥' 5

తా॥ 18) చాపలు మొదలైనవి పరచుకుని కూర్చుండుట 19) ఒకరిని నిందించుట, ఒకరిని పొగడుట, 20) అపశబ్దములు (బూతు వాక్యములు) పలుకుట, 21) అపాన వాయు విసర్జనము,

శ్లో॥ **శక్తౌ గౌణాపచారస్తు హ్య నివేదిత భక్షణమ్ ।**
తత్త త్కాలోద్భవానాంచ ఫలాదీనా మనర్పణమ్ ॥ 6

తా॥ 22) తాను శక్తివంతుడయ్యును I పరాత్పరునికి అర్చనాదికములాచరింప కుండుట, 23) తనకు లభించిన వానిని భగవదర్పణము చేయకయే తాను భుజించుట,

I. శరీర పటిమ గలిగియుండియు పురుషోత్తమునకు అర్చనాదులు చేయకుండుట, కాళ్లు వుండియు నిత్యము దేవళమునకు వెళ్లకపోవుట, చేతులుండియు నమస్కారము, పూజలు చేయకపోవుట, నేత్రములుండియు సర్వ రక్షకుని ఉత్సవాదుల తిలకించకుండుట, చెవులుండియు స్తోత్రముల వినకుండుట, ముక్కుండియు భగవన్నిర్మాల్య తులసిని, గంధాదులను వాసన చూడకుండుట, నోరుండియు హరికీర్తి నుడువకుండుట, మనస్సు చలింపకున్నను ధ్యాన సమాధి నొందలేకపోవుట, శిరము వంగుచున్నను నమస్కారములు సాష్టాంగముగా చేయకుండుట గౌణాపచారములనబడును.

24) ఆయా కాలములందు ఫలించిన ఆయా ఆహార పదార్థములు ఫలాదులను స్వామికి అర్పింపకుండుట, (ఆగ్రయణ యజ్ఞమువలె చేయవలయుననుట)

శ్లో॥ వినియుక్తావశిష్టస్య ప్రదానం వ్యజనస్యచ ।
పృష్ఠి కృత్వాసనం చైవ పరేషా మభివందనమ్ ॥ 7

తా॥ 25) మనమనుభవించిన వస్తువుల, ప్రసాదాదుల, అర్పించుట (ఎంగిలి) 26) స్వామికి వీపు చూపుచూ కూర్చుండుట, నడచుట, 27) అధికారుల పై సైతము హోదాలు కల్పించి స్వామి ఎదుట నమస్కరించుట, (అందరికన్న పరమాత్మయే మిన్న అను భావము చూపుట.)

శ్లో॥ తాంబూల చర్వణంచాత్ర అకాలే దర్శనం తథా ।
గురోర్మౌనం, నిజ స్తోత్రం, దేవతానిందనం తథా ॥ 8
అపరాధాస్తథా విష్ణోః ద్వాత్రింశత్పరి కీర్తి తాః ॥

తా॥ 28) తాంబూలమునములుట, 29) అకాల మనగా అర్చనానంతరము దర్శన కాలమున తప్ప యితర కాలములందు దర్శనము చేయుట, 30) గురువులు, గురుతుల్యులు గుడికి వచ్చినపుడు వారి వలన దేవదేవుని గుణ గణములను మహిమలను, అడిగి తెలుసుకొనకపోవుట, 31) ఆత్మస్తుతి చేయుట, 32) దేవతలను నిందించుట యీ ముప్పది రెండును దేవుని యందు చేయగూడదు.

శ్లో॥ అపచారాంశ్చ వివిధాన్ హరేర్యత్నేన వర్జయేత్ ॥ 9

తా॥ ఈ చెప్పినవేగాక యితరములైన అపచారములను గూడ విష్ణువునకు చేయరాదని రూఢిగా చెప్పిరి.

ఈ అపచారములు అన్నియు శ్రీభగవచ్ఛాస్త్రమునందు గల ఆర్షసంహితలయందును, అర్చనావనీతమునందును యితర ధర్మశాస్త్రములందును, శ్రీమద్భాగవతము, శారదా తిలకమునందును కూడా చెప్పబడినవి. శ్రీసూత్ర కర్త "భక్త్యా భగవంతం నారాయణమర్చయేత్" అని నిర్దుష్టముగా చెప్పిరి. గాన తప్పక ప్రతి జీవి నారాయణు నర్చించి తరింపవలె. అట్లు ఆరాధించుట యేగాక అపచారముల విసర్జింపవలసియున్నది. ఈ విధముగానైనను అర్చనా ఫలము పొందవచ్చును. ఈ అపచార వివరణ వాక్యములను అర్చకులు, ఆలయ యజమానులు, ధర్మకార్యనిర్వాహకుల, పరిచారక వర్గము (గుమాస్తాలు సహా) పఠించి తామాచరింపుచు, ఆలయమున కేతెంచు పండిత, పామర, మూఢ, జనుల కందరకు బోధించుచు, గోపుర, మంటప, ప్రాకారాదుల యందు సైతము రంగు రంగులతో వ్రాయించి ప్రజాకర్షణీయముగా వారికి సుబోధకమై, ఆచరణీయమై యుండునట్లు చేసిన ఆ బాల వృద్ధులకు కూడ బోధకముగాను, ఆచరణ యోగ్యముగా నుండును. గాన అట్లు చేయ పై వారిని ప్రార్థించుచున్నాను. ఇందపచారములున్న క్షంతవ్యుడును.

ఇతిశమ్.

"యువతలో వైఖానసులమను భావన కలుగచేయుట ఎట్లు ?"

"వైఖానసము" అతి ప్రాచీనమయినది. శ్రీమన్నారాయణుడు తనను పూజించుటకు స్వయముగా సృష్టించగా ఏర్పడినవాడు 'శ్రీ విఖనస ముని'. ఆయన కులజులమయిన మనకు ఆ విధముగా వైఖానసులమని పేరు వచ్చినదని అనేక గ్రంథములు పేర్కొనుచున్నవి.

గతములో ప్రతి వైఖానస కుటుంబము దేవాలయ పూజా నిర్వహణ పైనే ఆధారపడి జీవించినది. నేడు పరిస్థితులు మారిపోవుటచే మన కుటుంబములలోని కొంత మంది దేవాలయము పైననూ, మరికొందరు ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగముల పైననూ ఆధారపడవలసి వచ్చుచున్నది. తద్వారా వైఖానసులలో నేడు రెండు వ్యవస్థలు స్పష్టముగా కనిపించుచున్నవి. అవి

1. అర్చక వ్యవస్థ
2. అర్చకేతర వ్యవస్థ

నేడున్న పరిస్థితులలో ఎక్కువ మంది యువకులు అర్చక వ్యవస్థలో కొనసాగుటకు ఇష్టపడుట లేదు. దీనికి .....

1. దేవాలయముల వలన తక్కువ రాబడి ఉండుట.
2. అర్చకేతర వ్యవస్థలోని మనవారు ఈ వ్యవస్థ పట్ల చిన్నచూపు కలిగి యుండుట.
3. ఈ వ్యవస్థలోని శాఖీయులను విద్యాధికులుగా ఇతరులు గుర్తించకపోవుట.
4. దేవాలయ భూములపట్ల నమ్మకం లేమి.
5. శాస్త్రోక్తముగా అర్చకుని కవసరమగు కట్టు, బొట్టును కలిగి యుండి సంఘములో అవహేళన కాబడుదమను భావన. (మరింకేమయిన కారణములు కలవేమో అన్వేషింపవలసి యున్నది.)

.... కారణములుగా భావించవచ్చును. ఈ పై కారణముల వలన నేటి యువత రెండవదయిన ఉద్యోగ లేక అర్చకేతర వ్యవస్థచే ఆకర్షింపబడుచున్నది. మరికొంతమంది 'అర్చక ప్రవేశ' వంటి పరీక్షలో కృతార్థులు అయి మొక్కుబడిగా అర్చకులుగా కొనసాగుతున్ననూ వారికి సమర్థుడయిన అర్చకునిగా కొనసాగుటకు శిక్షణ అవసరమయి ఉన్నది.

కానీ అతి ప్రాచీనమయిన వైఖానసమునకు సంబంధించిన అర్చక వ్యవస్థపట్ల యువతను ప్రోత్సహించుటలో వైఖానస సంఘములు, శ్రీ వైఖానస పత్రిక (ప్రత్యేక వ్యాసముల ద్వారా), అర్చక వ్యవస్థ అభిమానుల కృషి ఎంతో అవసరమయి ఉన్నది. దీనికై ఒక కార్యాచరణ పథకమును ఆలోచింపవలసి యున్నది.

అయితే వైఖానస సంఘములు నేడు "అర్చక ప్రవేశ పరీక్ష"కు ముందుగా కోచింగు నిచ్చి విద్యార్థులకు అర్చక వ్యవస్థ పట్ల ఒక అవగాహనను కలుగచేయుచున్నవి. అట్లే వైఖానస ధర్మమును కాపాడుటకు :

1. సామూహిక ఉపనయన కార్యక్రమము.
2. సామూహిక ఉపాకర్మ కార్యక్రమములను చేపట్టుచున్నవి.

అయినప్పటికీ యువతను అర్చక వ్యవస్థ పట్ల ప్రోత్సహించుటలో మరింత కృషి అత్యావశ్యకము. ఈ వ్యవస్థను పటిష్ట పరచవలయునని మరియు ఈ దేవాలయ నిర్వహణా బాధ్యత భవిష్యత్తులో మన చేజారి పోకుండా చూడవలయునన్నదే ఈ రచయిత అభిప్రాయము. అంతేగాక ఈ రెండు వ్యవస్థలలోని యువతలో 'తాము వైఖానసులము' అను భావనను స్థిరపరచవలసి యున్నది. దీనికి "ఈ క్రింది సూచనలు ఉపయుక్తము కాగలవేమో" పాఠకులను ఆలోచింపకోరుతాను.

1. స్వంత గృహములు కలిగిన శాఖీయులు తమ గృహములకు వైఖానసమును ప్రతిబింబించు "శంఖ, చక్ర, నామము"లను గోడలపై ముద్రింపచేయుట.
2. గతములో వలె నామధేయముల చివర "ఆచార్యులు" అను పదమును జోడించుట. (ఈ పదవాడుకపై "మనం ఉనికిని కోల్పోతున్నామా ?" అను నా వ్యాసము అక్టోబరు '96 సంచికలో గలదు. చదువ ప్రార్థన)
3. ప్రతి గృహమునందును శ్రీ విఖనస ముని చిత్రపటమును ఉంచుట.
4. లెటరు హెడ్స్‌ను ఇష్టపడువారు వైఖానసము (ప్రతిబింబపుముద్రలను వానిపై కలిగి యుండునట్లుగా చేయుట (శాఖీయులకు జాబు వ్రాయుటకు).
5. శాఖీయులను కలుసుకొనుటలో 'విజిటింగ్ కార్డుల'పైన వైఖానసము ప్రతిబింబపు ముద్రలను ముద్రింపచేయుట.
6. లెటర్సు వ్రాయునపుడు (కార్డులు, ఇన్‌లాండ్ లెటర్సు) మొదటగా వారి యిష్ట దైవముతో పాటు "శ్రీ విఖనస మహాగురవేనమః"' అని కాని "శ్రీ విఖనసే నమః" అని కాని వ్రాసికొనుట. లేక రబ్బరు స్టాంపునే కలిగి యుండుట ద్వారా, పై విధముగా వ్రాయుటలో మరిచిపోవుట అసంభవము.
7. 'సంధ్యా వందనము'ను గోత్ర ప్రవరలు గుర్తుండుటకు వీలయినంత మేర ఆచరించుట.
8. దేవాలయార్చన (అర్చకులు), గృహదేవతార్చన (అర్చకేతరులు) తప్పనిసరిగా పాటించుట.
9. శాఖీయులలో ప్రతి కుటుంబము వారు "శ్రీ వైఖానస పత్రిక"కు చందాదారులుగా చేరి పత్రికను చదువుట.

అట్లే వైఖానస సంఘములు సైతమూ కొంత బాధ్యతను నిర్వర్తించవచ్చును. అది ఎట్లనగా .....

1. శాఖీయులను సన్మానించు సమయములలో జ్ఞాపికలుగా
   ఎ) శ్రీ విఖనస ముని చిత్ర పటము లేక
   బి) శ్రీ విఖనసముని ప్రతిమను జ్ఞాపికగా నిర్ణయించుట.
2. సన్మాన సమయములలో ఆగమ విద్యార్థులకు వైఖానసాగమ గ్రంథములను బహూకరించుట.
3. నిర్వహించు పోటీలలో సైతము
   ఎ) నిత్యార్చన విధి
   బి) సంధ్యావందనము తదితర అంశములలో వ్రాత పరీక్షలను, మౌఖిక పోటీలను నిర్వహించి బహుమతుల నిచ్చి వైఖానసమును ప్రోత్సహించవచ్చును.
4. యువతను వైఖానసముపట్ల ఆకర్షితులను చేయుటకు వారిచేత సంఘమయుల (Associations) నేర్పాటుగావించి మన ధర్మములను బోధించి, పాటింపచేయుట చేయవచ్చును.
5. ప్రతి సంవత్సరము పంపు "నూతన సంవత్సర శుభాకాంక్షలు" గ్రీటింగ్సును శాఖీయుల విషయములో "శ్రీ విఖనస జయంత"కి శుభాకాంక్షలు గ్రీటింగ్సు ద్వారా తెలియచేసి నూతన ఒరవడిని సృష్టించవచ్చును.

పై విధముగా చేయుటలో అందరినీ కాకపోయినప్పటికీ కొంత మందినైననూ వైఖానసము పట్ల ఆకర్షితులుగా చేయవచ్చును.

- ఎ. వి. రఘునాధాచార్యులు, స్వర్ణ,

శుభశ్రీ కళ్యాణ వేదిక

బి.కామ్. చదివి కంప్యూటర్ ఆపరేటర్‌గా ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేయుచు, (రు. 2000 లు జీతం) 5 అడుగుల రెండు అంగుళాలు ఎత్తు గలిగి చామనచాయగా ఉండి వయస్సు 28 సంవత్సరములు, గౌతమస గోత్రం కలిగిన యువతికి వరుడు కావలెను. ప్రభుత్వ ఉద్యోగముగాని, ప్రైవేటు ఉద్యోగమైతే P.F. రికవరీ ఉన్నదై వుండాలి. సాంప్రదాయం కలిగిన వరుడు కావలెను.

సంప్రదించవలసిన చిరునామా :

శ్రీమాన్ దీవి రాధాకృష్ణమాచార్యులుగారు

C/o పి. శ్రీనివాసాచార్యులుగారు

6-7-13, 7/4 అరండల్‌పేట, గుంటూరు - 522 002

అర్చకుల జీతాలు - ప్రభుత్వ ఉత్తరువు

D. వి[illegible]సాచార్యులు
తిరుపతి

Act 30 of 1987 లో అర్చకులకు గల మిరాసీ హక్కులు, అనువంశికముగా వచ్చుచున్న ఆదాయము రద్దు చేసిన విషయం అందరికీ తెలిసినదే. 19-3-96 తేది సుప్రీంకోర్టు తీర్పులో పై చట్టాన్ని బలపరుస్తూ అర్చకుల యోగక్షేమాలు పరిరక్షించవలసిందిగా తీర్పు చెప్పబడినది. ఆ తీర్పులోని 137వ పేరాలో ఇట్లు చెప్పబడినది.

"The State exercising its secular power regulates appointment of Archakas, as upheld herinbefore; equally, he, along with his family, is required to be kept with daily comfort so that he would continue to dedicate himself to perform the ritual worship of the Deity".

గౌరవనీయులైన న్యాయమూర్తులు అర్చకులకు ఏలాటి యిబ్బంది లేకుండా ఉండాలని అభిప్రాయ పడ్డారు. అందుకు రెండు కమిటీలు వేసి జీతాలు నిర్ణయించటం, సంక్షేమ కార్యక్రమాలు నిర్ణయించటం చేయమన్నారు. ప్రభుత్వం కమిటీలను వేసింది. ఆ కమిటీ రిపోర్టులపై 9-5-97 సుప్రీంకోర్టు తీర్పు యిచ్చింది. ఈ తీర్పు పూర్తి పాఠం ఆరు తీర్పుల ద్వారా తెలుసుకోవచ్చు. వాటి వివరాలు శ్రీ వైఖానస పత్రిక జూన్ 97 సంచికలోను, జూలై 1997 సంచికలోను, తదితర సంచికలలోను వివరించబడినవి.

9-5-97 తీర్పుపై ప్రభుత్వము వారు ఏ యే దేవస్థానములను సెక్షన్ 154 క్రింద మినహాయింపు చేస్తారా అని అందరూ ఎదురు చూస్తున్నారు. కొందరు 6 (c) ఆలయాలు అనగా సంవత్సరాదాయం 50 వేల రూపాయల లోపు ఆదాయం గల వాటిని మాత్రమే మినహాయిస్తారని, కొందరు 6 (b) ఆలయాలు అనగా సంవత్సరాదాయం అయిదు లక్షల రూపాయలు లోపు వాటిని మినహాయిస్తారని భావిస్తున్నారు.

యింతలో G.O. Ms. no. 858, Revenue (Endts.–I) Dept. dated 8-10-1997 వచ్చినది. యిది తిరుమల తిరుపతి దేవస్థానములకు తప్ప మిగతా దేవాలయాలన్నింటికీ వర్తిస్తుంది. యిందులో చెప్పిన ముఖ్య అంశములేమంటే.

1) ప్రభుత్వోద్యోగుల జీత భత్యాలకు, అర్చకుల జీతభత్యాలకు సంబంధము లేదు. ఆదాయము తగ్గినపుడు జీతభత్యాలు తగ్గించు అవకాశము కలదు. ఆదాయము పెరిగినప్పుడు పెంచుతామని చెప్పలేదు. (Para 5 of G.O.)
2) అయిదువేల రూపాయల ఆదాయం తక్కువ వున్న వాటికి మార్గదర్శక సూత్రాలు కమీషనరు గారు యివ్వవలెను. అవి వాటి గతిని అవే చూసుకోవాలి. (S. No. 1 of పట్టిక)

3) యాభై వేల రూపాయల ఆదాయంగల వాటి జాబితాను కమీషనరు వారు ప్రభుత్వానికి పంపవలెను. అర్చకుల వద్ద ఉన్న భూములు, వాటిపై వచ్చు ఆదాయం, వారికిచ్చే జీతాల వివరాలతో కమీషనరు గారు ప్రభుత్వమునకు తెలుపవలెను. (S.No. 3 of పట్టిక)

4) సెక్షన్ (144) నుంచి, మినహాయింపు కోరుతూ తగిన వివరములతో కమీషనరుగారు సంవత్సరాదాయం యాభైవేల లోపువున్న వాటి జాబితా పంపవలెను అన్నారే గాని సెక్షను 154 క్రింద మినహాయింపు యిస్తున్నామనలేదు.

5) మిగతా రికమెండేషన్సు, సుప్రీంకోర్టు తీర్పుననుసరించి కమీషనరు వారు తగు చర్యలు తీసుకోవలయును అన్నారు కనుక వారి వుత్తరువుల కొరకెదురు చూడవలసి ఉన్నది.

యివీ వాటిలోని ముఖ్యాంశములు. కమీషనరుగారు తగు చర్య తీసుకోమని, జాబితాలు పంపమని అడిగే దానికి ఒక జి.వో. యివ్వవలసిన అవసరమున్నదా ? 9-5-97 నుంచి ఈనాటి వరకు గల కాలములో ఆ వివరములు తెప్పించుకొనియో, ఒకే పట్టణములో (హైదరాబాదు) లో నున్న ఆఫీసులలో కలుసుకొని చర్చించియో తగిన వుత్తరువులు జారీ చేసి వుండవచ్చును. కాని ఏదో ఒక కారణముగా అర్చకుల విషయమై కాలయాపన జరుగుచున్నది. 19-3-96 నుంచి 6 (a), ఆలయాలలో అర్చకులు ఎలా పనిచేస్తున్నారు ? భూములు గల వాళ్ళు కొంత నయం. మిగతావారి పరిస్థితి ఎలా ఉన్నది ?

ఆదాయం తక్కువగా నున్న దేవాలయాలను, అర్చకులను వదలి వేస్తామని, ఎక్కువ ఆదాయం గల ఆలయాలలో అర్చకులకు జీతాలు యిస్తామని, అవీ ప్రభుత్వ ఉద్యోగుల వలె వుండవనీ, ఆదాయం పెరిగితే యిచ్చిన మినహాయింపులు పోతాయనీ, యివన్నీ భావించటం, ఆచరించటం 19-3-96 తీర్పులోని 137వ పేరాకు సరిపోతాయా ?

19-3-96 తీర్పువల్ల ఒక విధంగా అన్యాయం కొనసాగితే, యింకొక విధంగా 9-5-97 తీర్పు తర్వాత ఈ జి.వో. ద్వారా జరుగనున్నది. ఆలయ వ్యవస్థ హిందూ ధర్మానికి పట్టుకొమ్మ, ఆలయ వ్యవస్థకు అర్చకుడు అత్యంతావశ్యకము. అట్టి అర్చకులు పతనమైననాడు లేక దీనావస్థలో యున్నవాడు ఆ వ్యవస్థ ముందుకు సాగలేదు.

ప్రభుత్వము వారు గాని, ఎండోమెంటు డిపార్టుమెంటు గాని రాజ్యాంగ పరముగా ప్రభుత్వ నిధుల నుంచి మతపరమైన ఆలయాలకు, అర్చకులకు ఖర్చు పెట్టలేమని అంటున్నారు. అధిక ఆదాయం గల 6 (a) ఆలయాల నిధులను, తక్కువ ఆదాయం గల 6(b), 6 (c) ఆలయాలకు, అర్చకులకు ఖర్చుపెట్టవచ్చును గదా ? అదీ లేదు. ఏ ఆలయానికా ఆలయమే నంటారు, యిది న్యాయమా ? యీ పని చేయటానికి రాజ్యాంగమడ్డురాదు గదా?

అర్చకులు, ఆలయాల నిర్వహణ అభివృద్ధికి భక్తి భావముతోను, మానవతా దృక్పథముతోను నిర్ణయించిన అన్యాయము జరుగదు. పూర్తిగా చట్టాలు, రూల్సు, మరియు రాజ్యాంగ పరముగా మాత్రమే ఆలోచించినంత కాలము ప్రస్తుత పరిస్థితి కూడ మారి, కొన్నాళ్ళకు అర్చకత్వము చేసేవారే ఉండకపోవచ్చును. అంతవరకు రాకూడదని భగవంతుని ప్రార్థిద్దాము.

శ్రీ వికనో మునీంద్రవాణి

శ్రీ వైఖానస కల్పసూత్రే - నవమ ప్రశ్నే - ప్రథమ : ఖణ్డ :

(గత సంచిక తరువాయి)

1. ఇక వానప్రస్థుల యొక్క శ్రామణక విధానము చెప్పబడును.

2. గృహస్థుడు సోమయాజియై పుత్రులను, మనుమలను చూచి, వారిని ఇంటియందు నియమించి ముండనము (క్షురకర్మ) చేయించుకొని ప్రాజాపత్య కృచ్ఛము నాచరించవలయును.

3. వసన్త ఋతువు (చైత్ర వైశాఖ మాసములు)లో శుక్ల పక్షమందు శుభనక్షత్రమున భార్యతో కూడ వానప్రస్థాశ్రమము స్వీకరించవలెను. వనములో నివసించుటచే వనాశ్రమమనియూ అందురు.

4. పూర్వ దినమున స్నానమాచరించి సంకల్పము చేసి కుశోదకమును తీసుకొనుచూ ఉపవాసముండవలయును.

5. ఔపాసన హోమము చేసుకొని "అయన్తేయోని :" అను మంత్రముతో అగ్నిని అరణియందు ఆరోపణము చేయవలయును.

6.దర్శ పూర్ణమాస పద్ధతిలో దర్భలు మొదలగు వానిని సమకూర్చుకొని యిదివరుకటి వలెనే పరిస్తరణ కూర్చలు, పరిధలు, సమిధలు, వెదురు కర్ర, యజ్ఞోపవీత, కమండలువులు, నార వస్త్రములను సమకూర్చుకొనవలయును.

7. వెనుక చెప్పిన పద్ధతిలో అగ్ని కుండము (శ్రామణకాగ్ని కుండము) ఏర్పరచవలయును.

8. మరునాడు వైశ్వానర సూక్తముతో అగ్నిమధనము చేసి, అగ్నిని ప్రజ్వలింపచేసి "అగ్న ఆయాహి, ఉపావరోహ" అను మంత్రములతో అగ్నిని ప్రతిష్ఠించి, వెనుక చెప్పినట్లు శ్రామణకాగ్ని ఆఘార హోమము చేయవలయును.

9. అగ్నికి నమస్కరించి, పరిషేచన చేసి "అగ్నే ప్రాయశ్చిత్తేత్వమ్" అనెడి అయిదు మంత్రములతో పంచ ప్రాయశ్చిత్త హోమము చేసి, ఆపోహిష్ఠామ, హిరణ్య పవమాన సూక్తములతో తనను ప్రోక్షించుకొని, బ్రహ్మదైవత్యం, వైష్ణవం, పంచవారుణం అను ప్రధాన మంత్రములను వ్యాహృతులతో కలపి హోమము చేయవలయును.

(సశేషము)

తిరు నక్షత్రములు జరుపు విధానము

ఆయా దేవాలయములలో గల శ్రీ స్వామి వార్లకు స్నపన తిరుమంజనము చేసి నూతన వస్త్రములతోను, పూలమాలలతోను అలంకరించి విశేష పూజ చేయవలయును. అనంతరము తిరునక్షత్రమే మహర్షిదో వారి చిత్రపటమును, అది లేనిచో వారి స్వరూపమును ఊహించి, వారి పేర ఆరాధన చేసి తిరునక్షత్ర శ్లోకములు, స్తోత్రములు పఠించవలయును. పిదప నైవేద్యము చేసి, మంగళాశాసనము చేసి తీర్థప్రసాద వినియోగము జరుపవలయును.

ఆలయమునందుగాని, నిర్ణీత స్థలమునందుగాని వైఖానసులు అందరూ కలసి జరుపవలయును. ఆ రోజు సాయంత్రము ఆ మహర్షిని గురించి, వారి గ్రంథములు గురించి ఉపన్యాసములు, ఆగమ పండితులకుగాని, ఆగమ విద్యార్థులకుగాని పారితోషికములు యథాశక్తి చేయవలయును. అవకాశము లేనివారు వారి వారి గృహములందు ఆ మహర్షిని స్మరించుకొని ప్రసాదము చేసి చుట్టుప్రక్కల వారికి పంచిపెట్టవలయును.

- సంపాదకుడు

శుభశ్రీ కళ్యాణవేదిక

22 సం॥లు వయసు కలిగి, 5-3" ఎత్తు కలిగి, ఛామనచాయ రంగుతో, బ్యూటీపార్లర్‌లో ఉద్యోగం చేయుచున్న వైఖానస వధువునకు 25 సం॥ వయసు కలిగిన వరుడు, వృత్తి, ఉద్యోగములో నున్నవారు, సాంప్రదాయక వరుడు కావలెను. వధువు గోత్రము ఆత్రేయస.

సంప్రదించవలసిన చిరునామా :

శ్రీ అంగర లక్ష్మణాచార్యులు

కొత్త రామాలయం వద్ద - తిరువూరు

కృష్ణాజిల్లా - 521 235

Edited, Printed & Published by D. Vikhanasacharyulu, Secretary, Sri Vaikhanasa Divya Sidhanta Vivardhini Sabha, Tirumala. Printed at Vani Press, Vijayawada - 520 002.